23.6.1995 శుక్రవారం 12 పేజీలు సంపుటి:67 సంచిక:25 విడి ప్రతి: రూ.2.00 పై

Phone: 27354 Regd. No. HNL 18

జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

నక్సల్స్ తూటాలకు ఎన్టీఆర్ గ్రీన్ సిగ్నల్!

రాష్ట్రంలో పీపుల్స్ వార్, దాని అనుబంధ సంస్థల పై వున్న నిషేధాన్ని మూడు నెలల పాటు సడలిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు తీసుకున్న నిర్ణయం శాంతి భద్రతలకు సవాలుగా తయారయ్యే ప్రమాదం వుంది. రాష్ట్రంలోని యావత్ పోలీసు వ్యవస్థ ముఖ్యమంత్రి నిర్ణయాన్ని ఛీ కొడ్తూ, నిరసనగా తీర్మానం కూడా చేసింది. నక్సలైట్ల వల్ల పొంచి వున్న ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర డి.జి.పి. కేంద్రం నుంచి అదనపు బలగాలను తెప్పించే ప్రయత్నంలో వుండగా ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసు కోవటంతో పోలీసుల నైతిక స్థయిర్యం దెబ్బతిన్నది.

నేదురుమల్లి జనార్ధన రెడ్డి ముఖ్యమంత్రిగా వున్న కాలంలో (1992 జూన్ 21తేదిన) పీపుల్స్ వార్, దాని4 అనుబంధ సంస్థల పై నిషేధం విధించారు. అంతకు ముందు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు పీపుల్స్ వార్ పై వున్న ఆంక్షలన్నీ ఎత్తివేసి, పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. సుమారు ఏడాదిన్నర పాటు పీపుల్స్‌వార్ ఈ స్వేచ్ఛను "సద్వినియోగం" చేసుకొని వేలాది మంది మిలిటెంట్లను రిక్రూట్ చేసుకొన్నది. అలాగే లారీల కొద్ది మారణా యుధాలను సమకూర్చుకొని రాష్ట్ర ప్రభుత్వానికి సవాలుగా తయారైంది. ఈ నేపథ్యంలో జనార్ధన రెడ్డి విధించిన నిషేధం వల్ల తిరిగి పీపుల్స్ వార్ భంగు తిని తన కార్యకలాపాల్ని తగ్గించుకోక తప్పలేదు. ఆ తర్వాత కోట్ల విజయ భాస్కర రెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కూడా నిషేధాన్ని పొడిగిస్తూ వచ్చారు. ఈ నెల 21వ తేదీన ఈ గడువు ముగుస్తుండగా ముఖ్యమంత్రి తీసుకున్న సడలింపు నిర్ణయం పీపుల్స్ వార్‌కు కొత్త ఉత్సాహాన్ని ఇవ్వగా పోలీసులకు ప్రాణ సంకటంగా తయారైంది.

"అన్నల" బెదరింపుకు భయపడిన మంత్రులే "అన్న"ను వప్పించారు!

లారీల కొద్ది తుపాకులున్న నక్సల్స్‌ను వదిలితే నిలపడం అసాధ్యమని పోలీసుల భయం!

మానవత్వమా? రాజకీయమా?

మానవతా దృష్టితో పీపుల్స్ వార్ పై వున్న నిషేధాన్ని మూడు నెలల పాటు సడలించామని ముఖ్య మంత్రి అంటున్నారు. అయితే త్వరలో జరుగనున్న పంచాయితీ ఎన్నికల్లో పసుపు గెలుపు కోసమే ఎన్టీఆర్ ఈ నిర్ణయం తీసు కున్నారన్న విమర్శ వుంది. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో నక్సలైట్లు కొద్ది కాలం నుంచి నిషేధం ఎత్తి వేయించేందుకు సామదాన దండోపాయాలు ప్రయోగిస్తున్నారు. నిషేధం గనక ఎత్తి వేయక పోతే పంచాయితీ ఎన్నికల్లో పసుపును గ్రామాల్లో అడుగు పెట్టనివ్వమని వారు బెదరిస్తున్నారు. తెలంగాణాకు చెందిన మంత్రులు కడియం శ్రీహరి, ప్రణయ భాస్కర్, నగేష్, ఇంద్రా రెడ్డి తదితరులకు నక్సలైట్లు అల్టిమేటం కూడా ఇచ్చారట. ఈ మేరకు మంత్రులు నిషేధాన్ని ఎత్తి వేయాలని ఎన్టీఆర్ వద్ద మొత్తు కుంటున్నారు. తమ్ముళ్ల బాధ తట్టుకోలేక అన్న వారికి సానుకూలంగా స్పందించారు. "మనిషి మీద వున్న విశ్వాసంతో నేను ఈ నిర్ణయం తీసుకున్నానని" ముఖ్య మంత్రి

కొరవ 11 పేజీలో

పేపరు మిల్లులు బంగారు గనులై పోయాయి!

డాక్టర్ ఎ. దుర్గాప్రసాద్

దేశంలో పలు పరిశ్రమలు ఆర్థిక సంక్షోభాలలో కూరుక పోతున్నప్పటికీ, పేపరు తయారీ పరిశ్రమ మాత్రం లాభాల పంట పండించు కొంటున్నది. 1994 - 95 ఆర్థిక సంవత్సరంలో పేపరు తయారు చేసే కంపెనీలన్నీ ఇబ్బడి ముబ్బడిగా లాభాలు ఆర్జించాయి. చిన్న పేపరు మిల్లులు మరీ అధికార్జన చేశాయి.

ప్రపంచ మార్కెట్‌లో కాగితం ధర, న్యూస్ ప్రింట్ ధర ఆకాశానికి ఎగయడమే ఈ మార్పుకు కారణం. పేపరు వాడకం ఏటేటా పెరుగు తుండడంతో, దానికి తగిన ఉత్పత్తి లేక ధరలు పెరిగి పోతున్నాయి. న్యూస్ ప్రింట్ ధర గత ఏడాదిలోనే 30 శాతానికి మించి పెరిగిందని అంచనా. మన దేశం వరకు చూస్తె మొత్తం న్యూస్ ప్రింట్ ఉత్పత్తి సామర్థ్యం 3.5 లక్షల టన్నులు. కాని అవసరం 6 లక్షల టన్నులకు పైబడి వుంది. కెనడా, రష్యాల నుంచి దిగుమతుల ద్వారా ఆ లోటు పూరించు కొంటున్నాము. అయితే ఆ రెండు దేశాలలోనూ న్యూస్ ప్రింట్ ధర పెరిగి పోయింది. విదేశీ మార్కెట్‌కు అనుగుణంగా మన దేశంలోని ఎన్‌ఇపి లిమిటెడ్ తమ ధరను 25 శాతం ఒకేసారి పెంచింది. దాన్ని చూసి [illegible] నారు న్యూస్ ప్రింట్, [illegible] న్యూస్ ప్రింట్ కంపెనీలు [illegible] పెంచాయి. డిమాండుకు సరఫరాకు తేడా అధికంగా వుండడంతో ఏరు ధరపెంచినా మార్కెట్ కష్టం కావడం లేదు.

తెల్ల కాగితం పరిస్థితి అంతే. దేశంలో చిన్న, పెద్ద పేపరు మిల్లులు 350 వరకు వున్నాయి. అందులో 80 శాతం వరకు వ్యవసాయ వ్యర్థాల ఆధారిత మైనవి. చిన్న పేపరు మిల్లులు వరి, గోధుమ పొట్టు, గడ్డి, వేస్ట్ పేపర్ మీద ఆధార పడి పనిచేసే [illegible] కంపెనీలు ఐదురు వంటి తెలికి [illegible] కలపల పై ఆధార పడుతున్నాయి. పేపరు తయారీలో 50 శాతం ఖర్చు ఈ ముడి పదార్థానికే సరిపోతుంది. ఈ మధ్య కొన్ని మిల్లులు చెరకు పిప్పితో కాగితం తయారు చేసే టెక్నాలజిని ప్రవేశ పెట్టాయి.

ప్యాకేజింగ్‌కు పనికి వచ్చే డుప్లెక్స్ బోర్డులు తయారు చేసే పరిశ్రమలు వేరు. ఐటిసి భద్రాచలం, నాథ్ పల్ప్, బాలకృష్ణ ఇండస్ట్రీస్, [illegible] ఒంటింటి ఏపరు మిల్లులు ఈ బోర్డులను తయారు చేస్తున్నాయి.

వాల్ పేపరు తయారు చేసే పరిశ్రమలు మాత్రం ఇప్పటికీ నష్టాల నుంచి కోలుకోలేదు. 1994 లో ఎక్సైజ్ పన్నుల విధింపు విధానం దీనికి కారణం. 1995 బడ్జెట్‌లో ఈ లోపాన్ని సవరించారు. ఈ మిల్లులు కూడా ఇప్పుడు కోలుకునే అవకాశం వుంది.

వేస్ట్ పేపరుకు డిమాండు బాగా పెరుగు తున్నది. మన దేశంలో అవసరం కంటె ఒక లక్ష టన్నులు ఉత్పత్తి తక్కువగా వుందని అంచనా.

కరెన్సీ ప్రింట్ చేసే స్పెషల్ పేపరుకు కూడా కొరత ఏర్పడి వుండి చెక్కుల ప్రింటింగ్‌కు [illegible] తున్నారు.

మాగుంట కుటుంబం నుంచి నెల్లూరులో మరో పెద్ద పరిశ్రమ!

మాగుంట సోదరులు నెల్లూరుకు మరొక పెద్ద పరిశ్రమ తేబోతున్నారు. నెల్లూరు జిల్లాలో ఎందరో పారిశ్రామిక వేత్తలున్నా నిప్పో ఓబుల రెడ్డి గారి తర్వాత, జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చింది మాగుంట సోదరులే! తక్కిన వారంతా జిల్లా బయట తమ సామ్రాజ్యాలు విస్తరించారు.

నెల్లూరులో ఒక భారీ పేపర్ మిల్ స్థాపించ డానికి మరొక నెల్లూరు ముఖ్యులు శ్రీ తిక్కవరపు సుబ్బరామ రెడ్డి గారు చాలా కాలం నుంచి తల పెడుతున్నారు. [illegible] మాగుంట సోదరులు తమ [illegible]లో స్థాపించ బోతున్నారు. [illegible] వందల కోట్లలో వుంటుంది. కనీసం వెయ్యి మందికి ఉద్యోగాలు లభించే అవకాశం వుంది.

చక్కెర ఫ్యాక్టరీలలో వచ్చే చెరకు పిప్పితో పేపర్ తయారు చేస్తారు. ఇందుకోసం నాలుగు చక్కెర ఫ్యాక్టరీలు స్థాపించే ఆలోచనలో వున్నారు. తొలి ఫ్యాక్టరీ, పొదలకూరు నుంచి సంగం వెళ్లే దారిలో తాడిపర్తి దగ్గర; దీని నిర్మాణం మొదలైంది. ఇది కూడా తిక్కవరపు సుబ్బరామ రెడ్డి గారు తెచ్చిన లైసన్సే!

తమ పారిశ్రామిక విస్తరణ నెల్లూరు జిల్లాలోనే జరపడం ద్వారా జిల్లా వాసులకు ఉపాధి చూపుతున్న మాగుంట సోదరులు అభినందనీయులు.

కామాక్షి ఫైనాన్స్ తిరుపాలు రెడ్డి బావమరిది నారాయణ రెడ్డి, పూర్ణలత [illegible] వివాహం నెల్లూరులో జరిగింది.

మళ్లీ రొయ్యల ఆశ!

మళ్లీ రొయ్యల పై ఆశలు మొలకెత్తు తున్నాయి. పోయిన వూపిరి తిరిగి వస్తున్నది. గత రెండు నెలల నుంచి రొయ్యలు వ్యాధుల బారిన పడకుండా బ్రతుకు తున్నాయన్న వార్తలు విన రావడంతో చాలా మంది రైతులు బీడు పడి పోయిన తమ చెరువులను నీటితో తడుపు తున్నారు.

గత నవంబరు నుంచి రొయ్యల పరిశ్రమ ఎటువంటి సంక్షోభం ఎదుర్కొన్నది తెలిసిన సంగతే! నెల్లూరు జిల్లా ఆర్థిక వ్యవస్థ నంతటినీ అతలా కుతలం చేసింది సంక్షోభం. కొన్ని వందల కుటుంబాలను దివాలా స్థితికి చేర్చింది. సంసారాలు వీధికి పోయే ప్రమాదానికి నెట్టింది. ఏడాది కితం రొయ్యల పెంపకం చేసే వాడంటే, లక్ష్మీ దేవిని ఇంట్లో కూర్చో బెట్టుకున్న వాడుగా పరిగణింప బడే వారు. ఆ తర్వాత అదే వ్యక్తి శని దేవతను కొని తెచ్చుకొన్న వాడిగా సానుభూతికి గురైనాడు. అంతలో అంత మార్పు. పది రూపాయల వసతి వున్న ప్రతి వారూ ఏదో ఒక రూపంలో రొయ్యల పరిశ్రమ పై కాని, [illegible] అనుబంధ కార్యకలాపాల పై కాని పెట్టుబడి పెట్టడంతో రొయ్యలు దెబ్బ తిన్నాయన గానే తీవ్ర అలజడి లేకెత్తింది. అందరిలోనూ భయం రాజ్యం చేసింది. అటువంటి వారందరికీ ఉపశమనం కల్గించే వార్త ఇది.

వైరస్ వ్యాధులు ఉపశమించాయా?

గత రెండు నెలల నుంచి ఎక్కడా చెప్పుకో దగిన స్థాయిలో వైరస్ వ్యాధి కన్పించడం లేదు. మొదలు పెట్టిన చెరువులన్నీ బాగానే వున్నాయి. సమస్యలు ఎదురు కావడం లేదు. ఆ ధైర్యంతో దాదాపు అందరు రైతులూ హేచరీల మీదకు ఎగబడుతున్నారు

అయితే ఇంతటితో వైరస్ వ్యాధి అంతరించి పోయిందన్న గ్యారంటీ మాత్రం కన్పించడం లేదు. మే నెలలో వానలు వచ్చినప్పటి నుంచి ఎండలు మిరిసి కాయడం వల్ల వైరస్ వ్యాధి తగ్గి వుందన్న అభిప్రాయమూ ఒకటి [illegible] జరిగి ఎండలు తగ్గి, రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గితే పరిస్థితి ఎట్లా వుంటుందో నన్న భయం లేకపోలేదు. అందువల్ల తొందర బడి, పొరపాటు నిర్ణయాలు తీసుకొని ప్రమాదం కొని తెచ్చుకొనే కంటె తగిన ముందు జాగ్రత్తలతో రైతులు ఆచి తూచి అడుగు వేయడం మంచిది. నెల్లూరు జిల్లాలో రాత్రి ఉష్ణోగ్రతలు అక్టోబరు నుంచి క్రిందకు దిగడం మొదలు పెడ్తాయి. అందువల్ల ఆలోగా హార్వెస్ట్ చేసుకో గల్గిన రీతిలో పిల్లలు వేయడం మేలు. క్లోరిన్ వంటి రసాయనిక పదార్థాలు వైరస్ వ్యాధిని నివారించ లేవని పూర్తిగా రుజువైంది. అందువల్ల

శేషం 8 పేజీలో

నాలుగేళ్ల పాలన

ప్రధాన మంత్రిగా శ్రీ పి.వి. నరసింహా రావు నాలుగేళ్ల పరిపాలన పూర్తి చేశారు. నాలుగు నెలలైనా అధికారంలో వుంటారా అన్న సందేహంతో గద్దెనెక్కిన పివి. నాలుగేళ్ల పాటు నిరాటంకంగా పదవి నిర్వహించ గల్గడం పరమాద్భుతం. ఆంధ్ర ముఖ్యమంత్రిగా ఆ తర్వాత ఇందిరమ్మకు, ఆమె తనయులకు పెద్ద దిక్కుగా వుండిన పివి రాజకీయ శైలి తెలిసిన వారెవ్వరూ ఆయన పూర్తి కాలం పదవిలో కొనసాగుతారని కల కూడా కనలేక పోయారు. సమకాలీన కాంగ్రెస్ రాజకీయాల తీరుకు, పివి వ్యక్తిగత ప్రవర్తనకు పొంతనే లేదు. ఆయనకు రాష్ట్రంలో కాని, జాతీయ స్థాయిలో కాని ఒక వర్గం అంటూ లేదు; చెప్పుకో దగిన అనుచరులు లేరు; కనీసం స్వంత జిల్లాలో కూడా రాజకీయ పలుకు బడి లేదు; తానుగా ఒక శాసన సభ్యుడ్ని సైతం గెల్పించే చాతుర్యం లేదు; హైదరాబాదులోనే, ఢిల్లీలోనే కూర్చొని తమ్ముని బమ్మిని, బమ్మిని తమ్ముని చేయగల గజ కర్ణ గోకర్ణ విద్యలేవీ తెలియవు. ఆయన ఒక రాజకీయ మేధావి మాత్రమే. ఆ పాండిత్యమే ఆయన్ను ఇందిరమ్మ కుటుంబానికి సన్నిహితం చేసింది. తెర వెనుక సూచనలు, సలహాలు ఇవ్వడం తప్ప ఆయనెప్పుడూ రాజకీయ నిర్ణయాలలో ప్రత్యక్ష ప్రమేయం పెట్టుకోలేదు. తామరాకు మీద నీటి బొట్టు చందంగా పదవుల్లో వుండిన వారాయన.

అటువంటి నాయకుడు రాజకీయంగా, సాంఘికంగా, ఆర్థికంగా దేశం అత్యంత క్లిష్ట పరిస్థితులలో వున్నప్పుడు ప్రభుత్వ పగ్గాలు చేబూనడంతో అందరిలో అనుమాన బీజాలు మొలకెత్తాయి. కాని ఆయన తన అసమాన రాజనీతిజ్ఞతతో, చాతుర్యంతో నాలుగేళ్ల పాటు ప్రభుత్వాన్ని సాఫీగా నడిపి, ప్రపంచం నివ్వెర పోయేలా చేశారు. ఆయనలో అంతటి సమర్థత, దక్షత, పట్టుదలలు అంతర్లీనంగా దాగి వున్నాయని ఎవరూ వూహించనైనా లేదు.

స్వతంత్ర భారత చరిత్రలో పివి పరిపాలన ఒక సువర్ణ ఘట్టంగా పేర్కొన బడుతుంది. సంక్షోభాల సుడిగుండాలలో చిక్కుకొని, బయట పడే దారి తెన్నూ తెలియక విల విల లాడుతుండిన భారత మాతను ఒడ్డెక్కించి, ప్రతిష్ట పెంచి, ప్రపంచం ముందు సగర్వంగా నిలబెట్టిన ఘనుడాయన. ఈ నాలుగేళ్ల పాలనలో ప్రధానిగా పివి సాధించిన అత్యుత్తమ విజయాలు - పంజాబ్ సమస్య పరిష్కారం; ఆర్థిక సంస్కరణల అమలు. సకాలంలో అప్పులు తిరిగి చెల్లించలేక, బంగారు కుదువ పెట్టి, రోజులు నెట్ట వలసిన దుర్గతిలో వుండిన దేశాన్ని మన్మోహన్ సింగ్ సాయంతో ఆయన అపూర్వంగా అభివృద్ధి పరచారు. అమెరికా, బ్రిటన్ వంటి అగ్ర రాజ్యాల పారిశ్రామిక వేత్తలు పోటీ పడి భారత దేశంలో పెట్టుబడి పెట్టే పరిస్థితి కల్పించారు.

అయితే అయోధ్య దురంతం, షేర్ల కుంభకోణం, కాశ్మీర్ అల్లకల్లోల పరిస్థితి పివి పరిపాలనా వైఫల్యానికి ప్రతీకలుగా నిల్చిపోతాయి. ఆయన ఏ మాత్రం దృఢ నిర్ణయం తీసుకొని వుండినా బాబ్రీ మసీదు కూలి వుండేది కాదు. పివి నరసింహా రావు గారికి చరిత్రలో శాశ్వతంగా చెడ్డ పేరు సంక్ర మింప జేసే మరొక పరిణామం - కాంగ్రెస్ పార్టీ పతనం. ఆయన హయాంలో ఆంధ్ర, కర్ణాటక, ఉత్తర ప్రదేశ్, బీహార్, మహారాష్ట, గుజరాత్, రాజస్థాన్ వంటి కీలకమైన రాష్ట్రా లన్నింటిలో పార్టీ తుడిచి పెట్టుకొని పోయింది. సమీప భవిష్యత్‌లో పునరుజ్జీవం కన్పించ నంత ఘోరంగా పతనమై పోయింది. నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్‌ల ధారిస్మాతో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు జన జీవితంలో భాగంగా ఇమిడి పోయిన కాంగ్రెస్ పార్టీకి ఆ జాతీయతను నిల బెట్టడంలో పివి విఫలమైనారు. ఎక్కడి కక్కడ స్థానిక నాయకులు, పరిస్థితుల ప్రాబల్యం పై ఆధార పడి నడవడం తప్ప, జాతీయ స్థాయి స్వరూపం లేకుండా పోయే ప్రమాదాన్ని కొని తెచ్చిపెట్టారు. నూట పదేళ్ల చరిత్రలో ముస్లింలు మత పరంగా కాంగ్రెస్‌కు దూరమై పోయిన దురదృష్ట పరిస్థితి ఈ నాలుగేళ్లలోనే జరిగింది. హరిజనాది బలహీన వర్గాల ప్రజలూ పార్టీకి దూరమై పోతున్నారు.

జమీన్‌రైతు

ఆర్థిక సంస్కరణల ఫలితంగా కొద్ది మంది పారిశ్రామిక వేత్తలు, విదేశీ పెట్టుబడి దారులు తప్ప, పేద, మధ్య తరగతి ప్రజానీకం లబ్ది పొందింది ఏదీ లేదన్న విమర్శ సైతం పివి నరసింహా రావు గారు ఎదుర్కొంటున్నారు.

ఇంత పెద్ద దేశాన్ని, అంతటి సంక్షోభ పరిస్థితులలో నడిపించే టప్పుడు జయాపజయాలు సమానంగా వుండడం సాధారణమే. ఆ స్థానంలో ఎవరు కూర్చున్నా ఆ పరిస్థితి తప్పదు. అందుకు పివిని తప్పు పట్టడం సమంజసం కాదు.

అయితే కనీసం ఇప్పుడైనా ప్రధాని తన పొరపాట్లు గ్రహించి, రానున్న పది నెలల కాలంలో వాటిని సరి దిద్దుకునే ప్రయత్నం చేస్తే ఆయన ప్రతిష్ట మరింత ఇనుమడిస్తుంది. పార్లమెంట్ ఎన్నికలలోగా ఆయన ఆర్థిక సంస్కరణలను స్థిరీకరించడంతో పాటు, వాటి ఫలితాలు కేవలం సంపన్న వర్గాలకు మాత్రమే పరిమితం కాకుండా, పేద మధ్య తరగతి ప్రజానీకం జీవన స్థితి గతులను మెరుగు పరచేందుకు వినియోగపడేట్లుగా చూడాలి. అందులో ఆయన ఏ కొంచెం విజయం సాధించినా భారత చరిత్రలో ఆయనకు పదిలమైన స్థానం లభిస్తుంది.

---

50 ఏళ్ళ క్రితం ఈ వారం

జమీన్‌రైతు
22.6.1945
సం: 0-1-6 పేజీలు:8

వెంకటగిరి ఘోరాలు

నాగులపాడు నుండి 20 ఈతాకు చాపలు తెచ్చుచుండిన వారి వద్ద నుండి ఎస్టేటు వుద్యోగులు పెరుక్కు న్నారట. ఇవి జింకలు పందులు తిన్నందుకు యిది శిక్ష అని హెచ్చరించారట గూడ. ఇది దారి దోపిడి క్రిందకు రాదా?

నెల్లూరు ముచ్చట్లు

అధికారవర్గం

అన్నదేవుల రామచంద్రా రెడ్డి గారు కావలి డిస్టిక్ కలెక్టరుగా నియమింప బడినారు.

షేక్ అహమద్ గారిని రాజ రత్నం వగైరాల నోట్ల కేసు విచారించ డానికి స్పెషలు ఫస్టు క్లాసు మేజి స్ట్రేటుగా నియమించారు ఈ కోర్టు కావలిలో వుంటుంది. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాల కొండారెడ్డి గారున్నూ, వారి కసిష్టంటుగా కొండా రామ చంద్రారెడ్డి గారున్నూ నియమింప బడ్డారు.

నెల్లూరు డిప్యూటీ కలెక్టరు వి.సి. జేమ్సు గారిని తాడేపల్లి గూడెం మార్చారు. వారికి బదులు నెల్లూరుకు సైమన్ గారిని నియమించారు.

కోర్టులు 25 సోమవారం నాడు తెరువ బడును. అంటే ఆ దినం కోర్టుం టుందన్నమాట.

అసిస్టెంటు పబ్లిక్ ప్రాసి క్యూటరు బి.సుందరరాజారావు గూర్చి ఏదో విచారణ జరుగు తున్నట్టు తెలుస్తుంది.

కాలేజీ కమిటీ

17 తేది కమిటీ మీటింగు జరిగింది. గోపాలురెడ్డి గారు అంగీకరించ నందువల్ల కాబోలు పచ్చ కారు రావు బహదూర్ గోవిందన్నను అధ్యక్షలుగాను, ఎ.సి. సుబ్బారెడ్డి గారిని సెక్రటరిగను ఎన్నుకున్నారు. మనకెందుకు వృధాగా రాజాతో సంఘర్షనని గాబోలు రామచంద్రా రెడ్డి గారు సభ్యుడు గానే వుండుట కంగీకరించలేదు. అదే కారణంతో కాబోలు గోపాలయ్య గూడా అధ్యక్షుడుగా తప్పుకున్నాడు. ఇక పాపాల కంతా భైరవు డెవరయ్యా అంటే యిక జిల్లా బోర్డధ్యక్షుడే గదా. ఈ నెలలో పచ్చకారుకు శుభం పల్కుతున్నది. ఒకటి బిరుద ప్రాప్తం, రెండవది కాలేజీ కమిటీ అధ్యక్షత.

వేదాంతాచారి గారి మధ్య. కమిటీ మధ్య కీచు" లాటేమన్నా వున్నదేమో. ఆయన కమిటీ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారని దక్షణ బస్తాండు వార్త. అడిగితే కమిటీ వారేమో లేదంటున్నారు. ఏదో పాపం యింత వరకు సర్వం వేదాంతా చారి గారి చేతి మీద జరిగి పోతుండెను. కాలక్రమేణా మార్పు వచ్చినప్పుడు "పువ్వులు కొన్నంగట్లో కట్టెలమ్ము డమెట్లా?"

కాంగ్రెస్ వాదుల సభ

జిల్లాలోని కాంగ్రెస్ వాదుల అంత రంగిక సమావేశం 30తేది సాయంత్రం 5 గంటలకు తనింట్లో జరుగునని రాఘవయ్య గారి ప్రకటన.

కొరవ 8 పేజీలో

నెల్లూరు డాక్టర్లు డబ్బు పీల్చే జలగలై పోయారు!

వైద్య వృత్తిలో వైద్య నారాయణులు అంతరించి, ధన పారాయణులు పెరిగారు. పూర్వ కాలంలో వైద్యుడు భగవంతునితో సమానం. వైద్య సేవలు అందించడం భగవత్ సంకల్పమని భావించేవారు. నేడు కాలం మారింది; ఆధునిక నాగరికత పుణ్యమా అని శరీరంలోని అంగాంగాలు పరీక్షించే డాక్టర్లు పుట్టుకొచ్చారు. ఈ పరిణామం సంతోషమే. కాని డాక్టర్లలో పెరిగిన ధన దాహం నెల్లూరు జిల్లా ప్రజల పాలిట శాపమైంది. ఏ డాక్టర్ వద్దకు వెళ్లినా ముందుగా రోగిని భయ పెట్టేస్తున్నారు. షుగర్, గుండె, చిన్న పిల్లల డాక్టర్లు టాన్లో ముందుగా ఈ కోవలోకి వస్తారు. యూరిన్, రక్తం, ఎక్స్‌రే పరీక్షలు ముందుగా చేస్తారు. తర్వాత స్కానింగ్ అంటారు. అది పూర్తయ్యాక పరిస్థితి ఫరవా లేదని చిత్ర గుప్తుని చిట్టా సైజులో మందుల చీటి వ్రాసి వెంటనే వాటిని తెచ్చి చూపించ మంటారు. పేషంట్లు వీటిని క్లినిక్‌ల ఎదురుగానో, ప్రక్కన వున్న షాపుల్లో కొని డాక్టర్‌కు చూపించాక సంతృప్తి పడతారు. సామాన్యుడు పొరపాటున ఈ డాక్టర్ల వద్దకు వెళితే జేబులు గుల్ల. తరువాత స్థాయి పళ్లు చెవి, డాక్టర్లది. గుబిలి చేరి వెళ్లినా చెవికి ఆపరేషన్ అనే డాక్టర్ గారు టౌన్‌లో ఒకాయన వున్నారు. రోగులు కుచేలురు అవుతుంటే డాక్టర్లు కుబేరులై, ప్రాక్టీసు పెట్టిన రెండవ సంవత్సరంలోనే ఆకాశ హర్మ్యాలు నిర్మిస్తున్నారు. పరిస్థితులు చూస్తుంటే డాక్టర్ల బాధ భరించలేక రోగులు పాత రోజుల్లా మిరియాల కషాయం త్రాగి సర్దుకొనే రోజులు వచ్చేట్లున్నాయి. నెల్లూరు డాక్టర్లు పీడించి ధనార్జన చేసే ధోరణిని మార్చుకోవాలని మనవి.

నెల్లూరు -వాస్తు రామచంద్ర

జనవాణి

స్త్రీలే నడుం బిగించాలి!

సెక్సాలజిస్ట్ డాక్టర్ ఐ. రాజగోపాల రెడ్డి జమీన్‌రైతులో వ్రాసిన 'పెద్దల సంకుచిత్వమే పిల్లల కాపురాలకు చేటు' వ్యాసాన్ని పెద్దలందరూ చదివి తీరాలి. డాక్టర్ పేర్కొన్న అంశాలు దైనందినంలో అందరూ చవి చూస్తున్నప్పటికీ ఎవరికి వారు దొంగకు తేలు కుట్టినట్లుగా వుండి పోతున్నారు. దీనివల్ల యవ్వన ప్రాయమంతా ఒడి దుడుకులతో అడవి కాచిన వెన్నెల కావడానికి పెద్దరికం అడ్డు గోడ అవుతున్నది. అత్త కూడా ఒక యింటి కోడలే అన్న విషయం మరచి పోయి తమకు తామే గోతులు తవ్వుకొంటున్న స్త్రీలే సమస్యకు మూల కారకులనడంలో సందేహం లేదు. తమకు కలుగబోయే సంతానం అవసాన దశలో తమ నాదుకుంటారనే పెద్దల వూహాగానాన్ని, పెళ్లి చేసుకోబోయే ముందు యువతీ యువకులు యోచించ లేక పోతున్నారు. ఈ ధోరణే అపోహలకు దారితీస్తున్నది. సంసారాన్ని సుఖ మయం చేసు కోవడానికి డాక్టర్ సూచించిన శాస్త్రీయ పద్ధతులు, కొన్ని సందర్భాలలో తప్పని సరై నప్పటికి, కుటుంబంలోని కలతలకు మూలమైన దురాచారా లన్నింటినీ అంత మొందించేందుకు స్త్రీలే నడుం కట్టాలి.

కొచ్చిన్ -ఎన్. రామచంద్రారెడ్డి

కొరవ 8 పేజీలో

నెల్లూరు పిడబ్ల్యుడిలో.... – పసుపు నీడలో నిలిస్తే – ...కోట్లు దోచుకుంటున్నారు!

పగటి దోపిడీలు పబ్లిక్‌గా చేయవచ్చా?

పిడబ్ల్యుడి అంటేనే పట్ట పగలు నిట్ట నిలువు దోపిడికి ప్రబల సంకేతం. అవినీతి అనే చెద పురుగు మొదట పిడబ్ల్యుడిలోనే పుట్టి ఆ తర్వాత ప్రభుత్వ యంత్రాంగానికి కంతటికి విస్తరించిందన్నది నిజం. అటువంటి గొంగట్లో వెంట్రుక లేరి చూపించడం వ్యర్థమే కాని, దేనికైనా ఒక హద్దు, అదుపు వుండాలి కదా? దారులు కొట్టి బ్రతికే బంది పోట్లు సైతం దోపిడి తర్వాత దోపిడికి కొంత వ్యవధి ఇస్తారు; పిడబ్ల్యుడి అధికారులకు మాత్రం దోచుకున్న సొత్తు అరగించుకొనే వ్యవధి కూడా వుండటం లేదు.

సేద్యపు నీటి పారుదల వ్యవస్థ నిర్వహణ కోసం ప్రపంచ బ్యాంకు ఎంతో ఉదారంగా మంజూరు చేసిన నిధులు పిడబ్ల్యుడి ఇంజనీర్ల ధన దాహానికి అర్పితమై పోతున్నాయి. కోట్లు కోట్లు ఖర్చు పెట్టడం తప్ప సేద్యపు నీటి వనరులు రైతులకు ఏ మాత్రం వుపయోగ పడని దౌర్భాగ్య పరిస్థితులను సృష్టిస్తున్నారు ఇంజనీర్లు.

జిల్లాలో ప్రపంచ బ్యాంకు సహాయంతో అమలు జరిగిన మలిదేవి, నక్కల కాలువ, పైడేరు డ్రైన్ల మరమ్మత్తు; సంగం డెల్టాలోని సెంట్రల్ ఛానల్, నెర్రి కాలువ, మర్రి పూట్ల వాగు, కనుపూరు కాలువ రిపేరు పనులు ఒకసారి స్థూలంగా పరిశీలిస్తే పిడబ్ల్యుడి ఇంజనీర్ల లంచాల కక్కుర్తికి జిల్లా రైతాంగం ఎంత తీవ్రంగా నష్ట పోయిందో అర్థమౌతుంది.

సంగం డెల్టా సెంట్రల్ ఛానల్ రిపేరుకు 25 లక్షలు ఖర్చు పెట్టారు. ఆన కట్ట నుంచి బొంబాయి రోడ్డు వరకు వున్న 9కిలో మీటర్ల దూరం కాలువ ఈ రిపేరు పని వల్ల సర్వ నాశనమై

> **డ్రైన్లు, ప్రపంచ బ్యాంకు పనులు అధికారుల పాలిట కామధేనువులు; ఎస్ఇ గారి తెలుగు పలుకుబడి దర్యాప్తులకు గండి కొడుతూంది!**

పోయింది. కాలువ రెండు ప్రక్కలా రాతితో రివిట్‌మెంట్ కట్టడం పని. ఎస్టిమేషన్ స్థాయి నుంచే ఇంజనీర్లు కుట్ర పన్ని, స్వాహాకు మార్గాలు వెతికారు. ఇటువంటి కాలువలను ఆధునీ కరించాలంటే సాధారణంగా అడుగు భాగం సిమెంట్ లైనింగ్ చేసి, ఇరు ప్రక్కలా గోడలు కట్టాలి. అది చేస్తే [illegible] చాలినన్ని రావు. అందువల్ల రాతి రివిట్‌మెంట్ తలపెట్టారు [illegible] కాటన్ కాలంలోనే ఈ కాలువ [illegible] భాగంలో కొంత రాతి లైనింగ్ వుంది. కాంట్రాక్టర్లు ఆ రాళ్లను పూడబెరికి ఇరు వైపులా అతికించి బిల్లులు దండుకున్నారు. దీనివల్ల కాలువ అడుగు భాగం దెబ్బతిని పోయింది. వాలీ వాలకుండా వేసిన రివిట్‌మెంట్ పూడి పోతున్నది. కట్టలు సరిచేయడానికి కాలువ ప్రక్క నుంచే మట్టి తీయడం వల్ల కట్టలు బలహీన పడి పోయాయి. కట్టల పై భాగాన 15 సెంటీ మీటర్ల గ్రావెల్ వేయాల్సి వుంటే 5 సెంటీ మీటర్లతో సరిపెట్టారట. ఫలితం -వానకు కట్టలు కరిగి పోతున్నాయి.

కాంట్రాక్టరు ఇంత [illegible]ంగా పనిచేసినా బిల్లులు మాత్రం ఘరానాగ చెల్లించేశారు. అప్పటికే ఫిర్యాదులు వెళ్లి, విచారణ జరపడం కోసం 5లక్షల రూపాయల బిల్లు ఒకటి [illegible] ఎస్ఇ గారు దాన్ని ఇచ్చేశారట. [illegible] నాలుగైదు నెలల్లో రిటైర్ కాబోతున్నారు. దీప ముండగానే ఇల్లు చక్క బెట్టుకోవడం ఆయన తక్షణ కర్తవ్యంగా వున్నట్లుంది.

కనుపూరు కాలువది [illegible] ఈ కాలువ పనులకు ఎస్టిమేషన్ కంటె తక్కువలో టెండర్లు వస్తే, వాటిని రద్దు చేసి; కాంట్రాక్టర్లతో సిండికేట్ ఏర్పరచి, రీటెండర్లు పిల్చి 20 శాతం అదనపు రేటుతో పనులు అప్ప చెప్పారట. దీనివల్ల 15 లక్షలు వృధా; పోనీ అంత అదనంగా తిన్నందుకు అసలు విలువ కైనా పనిచేశారా అంటే అదీ లేదు.

ఉదయగిరి తాలూకా మర్రిపూట్ల వాగులో రెండు కోట్ల వరకు భోంచేశారు. సంగం కాలువ వలె ఇక్కడా కాలువ లోపల వుండే రాతినే వాడి రివిట్ మెంట్ చేశారు. ఆ కాంట్రాక్టరు ఎస్ఇ గారికి అతి [illegible] అందువల్ల [illegible] సాధువే లేకుండా పోయారు. ప్రపంచ బ్యాంకు నిర్దేశించిన ప్రమాణాలలో కనీసం పాతిక భాగమైనా నాణ్యత పాటించలేదు. ఇక్కడా ఫైనల్ బిల్ పెండింగ్‌లో పెడితే ఎస్ఇ గారు అదిరించి, బెదరించి ఇప్పించేశారట.

సూళ్లూరు పేట దగ్గర నెర్రి కాలువ విషయంలోనూ ఇదే జరిగినట్లుంది. కాలువ ఆధునీకరణలో భాగంగా కట్ట వలసిన తూములు, కలుజాలు వదిలేసి, మట్టి పని మాత్రం చేసినట్లు రికార్డులు సృష్టించి స్వాహా చేసేశారు.

వీటన్నింటిని మించినది మలిదేవి, పైడేరు, నక్కల కాలువ డ్రైన్ల

కొరవ 8 పేజీలో

నవాబ్‌పేట కోటలో హోటల్ శివం అధినేత యడ్లపల్లి సురేష్ వదాన్యతతో నిర్మించబోతున్న లయన్స్ క్లబ్ ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తున్న ఇఫ్కో ఛైర్మన్ [illegible] రామచంద్రా రెడ్డి

శంకరాచార్యుల ఉవాచ

విదేశాల నుంచి ఆధునిక విజ్ఞానం తప్ప మరేదీ అరువు తేవద్దు!

జామొక్కరమే కాకుండా లోకంలో ప్రజలంతా బాగుండాలనే విశాల దృష్టి ప్రజల్లో పెరగాలని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి చెప్పారు. 17 తేది నెల్లూరు వచ్చిన స్వామి కనక మహల్ వద్ద డాక్టర్ వెంకట సుబ్బయ్య గృహంలో విలేకరులతో మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా భారతీయ సంస్కృతికి తిరుగు లేదని, అటువంటి సజీవమైన సంస్కృతి సదా అనుసరణీయమన్నారు. విదేశాల నుండి ఆధునిక విజ్ఞానం తప్ప మరేమీ అరువు తీసుకోవలసిన అవసరం భారతీయ[illegible]కు లేదన్నారు. ఆగష్టు 11 తేదిన జరిగే జయేంద్ర సరస్వతి స్వామి వారి షష్టి పూర్తి నాటి నుండి ఆధ్యాత్మిక భావాన్ని పెంపొం దించేందుకు దేశంలో కొన్ని పాఠశాలల్లో పీఠం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారాయన.

గోపాలరావు నాటిక రెండవభాగం 26న

జమీన్‌రైతు చిత్ర సమీక్షకుడు గ్రిడ్లూరు గోపాల రావు వ్రాసి, దర్శకత్వం వహించిన మరణ శాసనం నాటిక రెండవ భాగం దూరదర్శన్‌లో 26 తేది ప్రసార మవుతుంది. సాయంత్రం 5.30 గంటలకు ప్రసారమయ్యే ఈ నాటికలో నటీ నటులంతా నెల్లూరీయులే

పాటల రచయిత వెన్నెలకంటికి సన్మానం!

చైతన్య ఆర్ట్స్ అకాడమీ సప్తమ వార్షికోత్సవం టౌన్‌హాల్‌లో జరిగింది. ఈ సందర్భాన్ని పురస్క

నెల్లూరు సంగతులు

రించుకొని సినిమా పాటలు, జానపద నృత్యాలు, మిమిక్రీ, మైమ్ పోటీలు నిర్వహించారు. ప్రముఖ సినీ పాటల రచయిత వెన్నెలకంటి రాజేశ్వర ప్రసాద్, కొండా బలరామ రెడ్డి, వొమ్మిన సుబ్రహ్మణ్యం వేదిక పై ఆశీనులయ్యారు. వెన్నెల కంటి మాట్లాడుతూ, నెల్లూరులో మరుగున పడిన నాటక కళను పునరుద్ధి పింప చేయను చైతన్య ఆర్ట్స్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ప్రముఖ రంగస్థల కళాకారులు కామేశ్వర రావును తన చేతులు మీదుగా సన్మానించా రాయన. తరువాత సంస్థ సభ్యులు వెన్నెలకంటిని సన్మానించారు. అనంతరం ప్రదర్శించిన అనామిక నాటికలోని సారాంశం ఆలోచన రేకెత్తించే విధంగా వుంది. సభ గిరీశం ప్రార్థనతో మొదలై కార్యదర్శి మనుబోలు ప్రభాకర్ వందన సమర్పణతో ముగిసింది. పోటీలలో విజేతలకు వెన్నెలకంటి బహుమతి లందించారు.

ఓ.ఎస్.ఎస్.సి. పాసై ఇంటర్ చేరవచ్చు!

నెల్లూరులో అతి ప్రాచీనమైన పాఠశాలల్లో వేద సంస్కృతోన్నత పాఠశాల ఒకటి. ఆర్ష సంప్రదాయంతో ప్రారంభమైన ఈ పాఠశాల నేడు ఓరియంటల్ ఎలిమెంటరీ, హైస్కూలు, కాలేజీ విభాగాలలో నడుస్తున్నట్లు ప్రధానో పాధ్యాయుడు బి. శివస్వామి చెప్పారు. తక్కిన పాఠశాల్లో వలె ఇక్కడ కూడా ఓరియంటల్ హై స్కూల్ వుంది. అయితే సంస్కృతం ప్రధాన భాషగా 200 మార్కులకు పరీక్ష వ్రాయాలి. మిగతా సబ్జక్టులుగా లెక్కలు, సోషల్‌లలో ఏదో ఒకటి తీసుకోవచ్చు. సైన్సు అన్ని పాఠశాలలో వలె వుంటుందట. ఇక్కడ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్ ఎం.పి.సి, బై.పి.సిలలో చేరవచ్చు. ఎంసెట్, ఈసెట్ పోటీ పరీక్షలకు కూడా వెళ్లవచ్చు. ఈ యేడాది ఓ.ఎస్.ఎస్.సి. పరీక్షల్లో 85 శాతం మంది ఉత్తీర్ణులైనట్లు చెప్పారు.

కొరవ 11 పేజీలో

సణుగుడు

* తెలుగు ఎమ్మెల్యేల చిరునామాలు తెల్సుతారా?

వెనకటి రోజుల్లో ఎమ్మెల్యే అంటే చాలా పెద్ద నాయకుడి క్రింద లెక్క. ఒక మోస్తరు గ్రామ పెద్ద కూడా ఎమ్మెల్యే ఇంటికి చొరవగా వెళ్లి మాట్లాడడానికి జంకే వాడు. సాదా జనానికైతే వెన్నుల్లో వణుకు పుట్టేది. అది హుందా తనమునాలో లేక అధికారంతో వచ్చే అహం కారమునాలో తెలియదు కాని, ఎమ్మెల్యేలూ అంతే బెట్టుగా బ్రతికేవారు. జనంతో వారికి సంబంధం వుండేది కాదు. ఎన్నికల ప్రచారమైనా సరే, గ్రామానికి వెళ్లి రైతు ముఖ్యలతో మాట్లాడి సరి పెట్టేసేవారు. ఓటరెవరో ఎమ్మెల్యేలకు తెలియదు; ఎమ్మెల్యే ఎవరో ఓటరుకు తెలియదు. ఎన్నికైన తర్వాత ఐదేళ్ల పాటు వూళ్ల వైపుకు వెళ్ల వలసిన అవసరం, జనం కేసి చూడాల్సిన అగత్యం వుండేవి కావు.

ఇందిరమ్మ పుణ్యమా అని ఆ పరిస్థితుల్లో మార్పు వచ్చింది. 1978ఎన్నికలో మనకి మార్పు కొట్ట వచ్చినట్లు కన్పించింది. మధ్య తరగతి కుటుంబీకులు, చిన్న చిన్న రైతులు ఎమ్మెల్యే లైంది అప్పుడే అరిస్టో క్రాటిక్ రాజకీయ వాదులు, భూస్వామ్య కుటుంబాల నుంచి శాసన సభ్యత్వాలను పూత బెరికి, తమతో కలిసి తిరిగే వారికి కట్టబెట్టారు జనం. ఎమ్మెల్యే పదవికి విలువ, ప్రాధాన్యత తగ్గిపోయింది అప్పటి నుంచే. ఎన్నికల్లో ఎన్టీఆర్ గ్లామర్ పని చేయడంతో, పోటీ చేసే అభ్యర్థికి మిగిలి వుండిన కొరవా సరవా గౌరవం మట్టి కొట్టుకొని పోయింది. మొల మీద గోచి లేని వారు కూడా శాసన సభ్యుడ్ని తమ గ్రామ చావిళ్లలో నిలబెట్టి కడిగి పారేస్తున్నారు. ఎమ్మెల్యే దగ్గరకు తాము వెళ్లడం మానేసి, తమ దగ్గరకు ఎమ్మెల్యేలను పిలిపించుకో గలమన్న

డోలేంద్ర

ధీమాతో వున్నారు పల్లెల్లో జనం. ఇప్పటి లోకం తీరు యథా ప్రజ, తథా రాజా కదా! ఎమ్మెల్యేలలోనూ తమ పదవి గౌరవం, విలువ కాపాడుకొనే చాతుర్యం, సమర్థత లేవు. పనుల కోసం వచ్చే వారి జేబుల్లో చేతులు పెట్టి చిల్లర ఏరేవారూ కొందరున్నప్పుడు అందరి పట్ల చులకన భావం కలగడంలో వింతేమీ లేదు కదా!

1989లో గెల్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొంత వరకు జనం నుంచి

కొరవ 8 పేజీలో

నెల్లూరు నలుచెరగుల్లో
విలేఖరుడు

మాగుంట సుధాకర రెడ్డికి అనారోగ్యం

మాగుంట సోదర ద్వితీయుడు, వివాద రహితుడు శ్రీ మాగుంట సుధాకర రెడ్డి అనారోగ్యంతో మద్రాసు అపోలో ఆస్పత్రిలో చేరారు. కిడ్నీ సంబంధిత సమస్య వున్నట్లుంది. ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో, స్పెషలిస్టుల పర్యవేక్షణలో చికిత్స జరుగుతూంది.

మాగుంట సోదరులలో సుధాకర రెడ్డి విశిష్ట వ్యక్తిత్వం కలిగిన వాడు. ఇటు రాజకీయ, అటు వ్యాపార వివాదాలు వేటిలోనూ తలదూర్చే తత్వం కాదు. స్నేహానికి సుధాకర రెడ్డి ఇచ్చే విలువ ప్రశంస నీయమైంది. ఆడంబరం, భేషజం అణు మాత్రం కన్పడవు. ఆయన త్వరలో కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నాము.

ఫోటో కార్డులు

ఓటర్లకు ఫోటో గుర్తింపు కార్డులిచ్చే కార్యక్రమం జూలై 1 తేది నుంచి ప్రారంభం కాబోతూంది. 15 తేది వరకు ఓటర్ల వివరాల సేకరణ జరుగుతుంది. అప్పటి నుంచి డిసెంబరు 15 తేది వరకు ఓటర్ల నుంచి ఫోటోలు స్వీకరిస్తారు. ముసాయిదా ఓటర్ల జాబితాను సెప్టెంబరు 11 తేది ప్రకటిస్తారు. అభ్యంతరాలకు నెల సమయం. నవంబరు 27తేదిలోగా ఓటర్ల తుది జాబితా ప్రింట్ అవుతుంది. డిసెంబరు 31 తేది లోపల ఓటరుకు ఫోటో గుర్తింపు కార్డు అందజేస్తారు.

టెలిఫోన్ల సమ్మె - మార్పేమీలేదు!

నెల్లూరులోనూ టెలిఫోన్ సమ్మె కొనసాగు తూంది. ఎక్చేంజి సిబ్బంది, డిఇటి, ఎస్‌డిఒటి, టిడిఎం ఉద్యోగు లందరూ సమ్మెలో పాల్గొంటున్నారు. ఇది (23 తేది) ఐదవ రోజు.

నిజానికి ఉద్యోగు లందరూ సమ్మె చేస్తున్నప్పుడు టెలిఫోన్ వినియోగ దారులు నానా బాధలు పడాలి. కానీ నెల్లూరీయుల అదృష్టం - ఆ ఇబ్బందే అన్పించడం లేదు. ఉద్యోగులు పని చేస్తున్నప్పుడు టెలిఫోన్లు సక్రమంగా పనిచేస్తే, ఇప్పుడు పని చేయడం లేదని బాధ పడతాము. అప్పుడూ అప్పుడూ ఒకటే అయినప్పుడు ఇంక మార్పేమి వుంటుంది.

స్వర్ణావేమయ్య కాలధర్మం

జిల్లాలో పేరు పొందిన హరిజన నాయకుడు, మాజీ శాసన సభ్యుడు శ్రీ స్వర్ణావేమయ్య 16 తేది సాయంత్రం నెల్లూరులో మరణించారు. ఆయన వయస్సు 85 సంవత్సరాలు.

పాత తరం కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వేమయ్య. పసి వయస్సు నుంచే జాతీయోద్యమంలో, రైతు కూలీల పోరాటాలలో పాల్గొన్న యోధుడు. 23 ఏళ్ల వయస్సులో, 1934లో, తొలిసారిగా బ్రిటీషు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కరపత్రాలు పంచి అరెస్టయ్యారు. వ్యవసాయ కూలీ రేట్ల పెంపు కోసం గ్రామాలలో ఉద్యమాలు నడిపి, భూస్వాముల చేతిలో తన్నులు తిన్నారు. జిల్లాలో ఆ రోజుల్లో జరిగిన అస్పృశ్యతా నివారణ, హరిజనుల ఆలయ ప్రవేశం వంటి ఉద్యమా లన్నింటిలో ముందు నిల్చేవాడు.

1950లో ఆయనకు రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ ఉద్యోగం వచ్చింది. ఉద్యోగం చేస్తూనే ఉద్యమాలలో పాల్గొనడం వల్ల ప్రభుత్వం ఆయన్ను పీకి పారేసింది.



ఆ తర్వాత ఆయన కమ్యూనిస్టు పార్టీలో చురుకుగా పాల్గొనడం మొదలు పెట్టారు. 1952 ఎన్నికల్లో నెల్లూరు ద్విసభా నియోజక వర్గం నుంచి కమ్యూనిస్టు అభ్యర్థిగా తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. తిరిగి 1955లో కోవూరు నుంచి, 1962లో బుచ్చి నుంచి, 1967లో సర్వేపల్లి నుంచి శాసన సభ్యుడిగా ఎన్నికైనారు. మద్రాసు శాసన సభలో ప్రతిపక్ష ఉప నాయకుడిగా వ్యవహరించారు.

జీవితాంతం కమ్యూనిస్టుగా వున్నప్పటికీ వేమయ్య గారికి అన్ని పార్టీలతో సత్సంబంధా లుండేవి. అందరితో కలిసి మెలిసి వుండేవారు.

వేమయ్య గారికి భార్య, ఐదుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు వున్నారు. అందరూ వున్నత విద్యావంతులే! వారి కుటుంబానికి మా సానుభూతి.

ఇన్‌ఛార్జి మంత్రి దేవేందర్‌గౌడ్

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా మద్య నిషేధ శాఖామాత్యులు శ్రీ దేవేందర్ గౌడ్ నియమితులైనారు. ఆయన జిల్లా ప్రణాళికాభివృద్ధి మండలికి అధ్యక్షత వహిస్తారు.

విజయవాడ సదస్సులో వివేక

విజయవాడలో 18తేది జరిగిన రాష్ట్ర మునిసిపల్ ఛైర్మన్ల ప్రత్యేక సమావేశంలో నెల్లూరు ఛైర్మన్ శ్రీ ఆనం వివేకానంద రెడ్డికి ప్రత్యేక గుర్తింపు, గౌరవం లభించాయి. మెడలో పులిగోరు పతకం, తలపైన టోపీ, అరచుగుల



అమెరికాలో వున్న నెల్లూరీయుడు డాక్టర్ వి. దశరథ రామరెడ్డి కుమార్తె మాధవి; ఉమాపతి వీరి పెండ్లి నెల్లూరులో జరిగింది.

స్ఫురద్రూపం. దూసుకు పోయే చొరవ చూసి తక్కిన ఛైర్మన్లు క్రింద కూర్చో బెట్టడానికి సందేహించి నట్లున్నారు. నేరుగా వేదికెక్కించి, పోరాట కమిటీలో సభ్యత్వం ఇచ్చేశారు. స్టేజిపై వున్న తెలుగు మంత్రులు కూడా అభ్యంతరం చెప్పలేక పోయి నట్లున్నారు.

బుచ్చిదారుణ హత్య- హింసా రాజకీయం!

బుచ్చిరెడ్డి పాళెం మండల ప్రజా పరిషత్ సభ్యుడు శ్రీ కోటంరెడ్డి వేణురెడ్డిని 18తేది రాత్రి ఆయన స్వగ్రామం మునులపూడిలో దారుణంగా హత్య చేశారు. ఇంటి ముందు మంచం మీద నిద్ర పోతుండి నాడట. చీకట్లో వచ్చి బరిశెలు, గొడ్డళ్లతో నరికి చంపారు. ఆయనతో కలిసి అదే మంచం మీద నిద్ర పోతుండిన ఆరేళ్ల పసిపాపకు కూడా దెబ్బలు తగిలాయి.

వేణురెడ్డి, అల్లూరు మాజీ ఎమ్మెల్యే శ్రీ కోటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అనుచరుడు. బుచ్చి మండల రాజకీయాలలో చురుకుగా పాల్గొనేవాడు. 35ఏళ్ల యువకుడు. ఆయన బ్రతికి వుంటే పంచాయితీ ఎన్నికల్లో తమకు ప్రమాదమని తెలుగు నాయకులు కుట్ర పన్ని చంపించారట.

జిల్లాలో తెలుగు దేశం ఇది మాదిరి పలు చోట్ల హింసా రాజకీయాలకు పాల్పడు తూంది. అధికారంలో వున్నామన్న అహంకారంతో వారి దుష్కృత్యాలకు పాల్పడు తున్నట్లున్నారు. కానీ వీటి వల్ల తాత్కాలిక ప్రయోజనం కన్పించినా, దీర్ఘకాలంలో చాలా చేదు అనుభవాలు చవి చూడవలసి వుంటుంది. అధికారంలో వుండే నేతలు ఈ వాస్తవం గ్రహించడం అవసరం.

పంచాయితీ ఎన్నికలు- ఎస్పీ హెచ్చరిక

పంచాయితీ ఎన్నికలలో ఎవరు హింసకు పాల్పడడానికి ప్రయత్నించినా

కొరవ 8 పేజీలో

ఉత్తరక్రియలు



కంటాబత్తిన చెంచులక్ష్మమ్మగారు

19.6.95 నిర్యాణము చెందినారు. వారి ఉత్తరక్రియలు 29.6.95 బేస్తవారం సంగం గ్రామమునందు వారిస్వగృహమున జరుగును. బంధు మిత్రులకు తెలియ బరచడమైనది.

భర్త - కంటాబత్తిన పట్టాభిరామిరెడ్డి

కుమారుడు - పద్మనాభరెడ్డి
కోడలు - సుబ్బమ్మ
కుమార్తెలు - గున్నంరెడ్డి పద్మావతమ్మ,
కలిచేటి భార్గవమ్మ
అల్లుళ్లు - డా. జి. కొండారెడ్డి, దంత వైద్యులు
కలిచేటి కామేశ్వర రెడ్డి
మనుమలు- జి. మదన్‌మోహన్ రెడ్డి
కె. అమరనాథ్ రెడ్డి
మనుమరాండ్రు - జి. మమత, కె. రేవతి

EAMCET-95 KORA EAMCET-95



TEKKEMITTA, NELLORE-524 003.
Ph:26054, 23210, 24054.

INSTITUTE OF ENGINEERING AND MEDICAL ENTRANCE COACHING

Hearty Congratulations to our Successful Students in Eamcet-95



Y.SASIBINDU

H.T.No: 930269 (Medical)

STATE 5th RANK

MEDICAL

SASIBINDU.Y H.T.No.930269, Rank:5	SATHYA PRABHA.B H.T.No.929839, Rank:117	MEDICAL		SABITHA.G H.T.No.929404, Rank:499	JAGADEESH.A H.T.No.929727, Rank:622
RAGHURAM.BG H.T.No.930499, Rank:15	PARAMESWARA REDDY.P H.T.No.927066, Rank:124	LAVANYA.M H.T.No.927679, Rank:254	VISHNU VARDHAN REDDY.A H.T.No.928329, Rank:377	HEMALATHA. N H.T.No.941247, Rank:502	PADMAJA.P H.T.No.931634, Rank:629
RAJKUMAR. G H.T.No.929288, Rank:25	KIRAN KUMAR.T H.T.No.928710, Rank:127	ISMAIL AZAD H.T.No.928669, Rank:263	HARI BABU.MA H.T.No.928609, Rank:377	RANGAMMA.M H.T.No.927996, Rank:525	RAVEEN KUMAR.K H.T.No.930025, Rank:643
KIRAN KUMAR.M H.T.No.928810, Rank:34	SRIDHAR REDDY.V H.T.No.930183 Rank:148	RAGHURAM.C K.T.No.929756, Rank:272	SUDHEER .M H.T.No.929080, Rank:379	RAJ PRAKASH RAO.CH H.T.No.927731, Rank:537	JAGAN MOHAN REDDY.B H.T.No.927936, Rank:663
SAMANTHA.K H.T.No.900610, Rank:43	RAVI.GV H.T.No.928461, Rank:152	SADIK BASHA.S H.T.No.928095, Rank:282	RAJENDRA PRASAD.G H.T.No.930152, Rank:406	PRAVEEN KUMAR.PJ H.T.No.929188, Rank:548	PRAVEEN.A H.T.No.930493, Rank:682
PRANATHI.G H.T.No.907305, Rank:49	HARI CHANDANA.P H.T.No.901088, Rank:153	HARI KRISHNA.B H.T.No.927418, Rank:282	SUNEETHA.R H.T.No.933820, Rank:409	AVANTHI SHARMA.I H.T.No.928223, Rank:553	VIJAY.G H.T.No.930517, Rank:687
NAVEEN KUMAR REDDY.B H.T.No.930075, Rank:51	VENKAT NAIDU.K H.T.No.928054, Rank:156	CHANDRASEKHAR.V H.T.No.929995, Rank:290	VEERENDRA.J H.T.No.927276, Rank:429	SREEDEVI. G H.T.No.929098, Rank:558	RADHA KRISHNA. P H.T.No.929703, Rank:695
RAGHU.DK H.T.No.929198, Rank:56	MADHAVI. K H.T.No.909026, Rank:159	SURENDRA REDDY.G H.T.No.928585, Rank:292	KIRAN.KS H.T.No.929551, Rank:430	PRAVEEN KUMAR REDDY.B H.T.No.927730, Rank:561	SRINIVAS.V H.T.No.928589, Rank:700
NARENDRA KUMAR.J H.T.No.929898, Rank:66	ASHOK REDDY.M H.T.No.928783, Rank:167	GAYATHRI.M H.T.No.924423, Rank:300	RAMANA.N H.T.No.900484, Rank:432	JAYAPRAKASH.PK H.T.No.927843, Rank:565	KEERTHY KUMAR.N H.T.No.930289, Rank:718
RAJASEKHARALA.V H.T.No.928253, Rank:72	SURESH REDDY. M H.T.No.928394, Rank:180	SIRISHA. M H.T.No.931187, Rank:306	INDIRA BAI.J H.T.No.928476, Rank:436	TIRUMALA REDDY.D H.T.No.931476, Rank:575	KIRAN KUMAR.A H.T.No.930063, Rank:732
KAVITHA. D H.T.No.909451, Rank:72	PADMAJA REDDY.B H.T.No.929688 Rank:187	SIVANATHA REDDY.GV H.T.No.929687, Rank:309	RUXANA. S H.T.No.901188, Rank:458	PRAVEEN.CV H.T.No.929667, Rank:584	RAJESH.B H.T.No.928930, Rank:735
KRISHNAVENI.N H.T.No.918899, Rank:76	SRINIVAS.K H.T.No.911225, Rank:196	LAXMI.D H.T.No.933493 Rank:309	ANAND KUMAR. M H.T.No.928894 Rank:459	KRISHNA PRASAD.N H.T.No.928939, Rank:589	JAYA PRAKASH. B H.T.No.927666, Rank:736
SUNIL KUMAR.J H.T.No.929696, Rank:102	BALA SUBRAMANYAM.G H.T.No.927807, Rank:196	HARSHITA.P H.T.No.929662, Rank:317	KIRANMAYI H.T.No.929017, Rank:471	CHANDRA.KR H.T.No.927489, Rank:591	RAVISANKAR REDDY.N H.T.No.929365 Rank:746
PARINITHA.G H.T.No.913178, Rank:103	NANDA GOPAL.N H.T.No.929672, Rank:202	GEORGE REDDY.V H.T.No.927886, Rank: 320	BALAKISHORE.G H.T.No.930399, Rank:476	SAMATHA.V H.T.No.928071 Rank:592	SUDHAKAR REDDY.K H.T.No.930079, Rank:755
VISHNU VARDHAN REDDY.V H.T.No.928918, Rank:105	HARI VARAM ABDUL NAVEED H.T.No.928294 Rank:209	JAGADISH. A H.T.No.929931, Rank:333	SUNIL KUMAR.R H.T.No.928588, Rank:482	SURENDRA KUMAR.G H.T.No.930478, Rank:599	NAGASILPA.K H.T.No.900193, Rank:776
SUNITHA.K H.T.No.928373, Rank:106	VINAY ANAND SAGAR.P H.T.No.927563, Rank:211	VALLI.PS H.T.No.940044, Rank:349	VIDYASAGAR.A H.T.No.927627, Rank:489	M.V.N.SUGUNA MANI H.T.No.[illegible], Rank:604; MAHESH.K H.T.No.[illegible], Rank:607	SATYA. CV H.T.No.925898, Rank:777
SUPRADEEPTHA.C H.T.No.934001, Rank:110	MADHAVI.B H.T.No.929653, Rank:216	SMITHA. S H.T.No.909780, Rank:351	SOMA SEKHAR. G H.T.No.928301, Rank:493	KAVITHA.N H.T.No.929485, Rank:615	PRAVEEN KUMAR.MSS H.T.No.924363, Rank:778
JYOTHI.R H.T.No.930384, Rank:111	SUNIL.C H.T.No.929645, Rank:252	VIJAYA. CH H.T.No.945110, Rank:364	BHARGAVA REDDY.S H.T.No.928606, Rank:493	UDAY SANKAR.I H.T.No.928396, Rank:619	PREETHI.K H.T.No.928759, Rank:795

** THIS .IST IS EXCLUSIVE OF ST,SC,BC, AND OTHER RESERVATIONS **

ENGINEERING

NAGA SASIKALA.S H.T.No.448512, Rank:273	VISHNUVARDHAN REDDY. D H.T.No.445351, Rank:620	ENGINEERING		ARUN.O H.T.No.443809, Rank:2337	PAVAN.O H.T.No.442931, Rank:3152
RANJIT KUMAR.P H.T.No.443505, Rank:292	BHANUPRATAP REDDY.P H.T.No.445195, Rank:659	SASIDHAR REDDY.K H.T.No.445103, Rank:949	NAVEEN KUMAR.K H.T.No.445219, Rank:1703	PRAVEEN KUMAR. P H.T.No.444266, Rank:2417	SUBBARAMI REDDY.J H.T.No.446660, Rank:3522
REDDY PRASANTH. N H.T.No.450868, Rank:319	SRI RAMA SESHANNA. CVSS H.T.No.442970, Rank:798	RAKESH KUMAR.V H.T.No.446190, Rank:1089	INDEEVAR.G H.T.No.445922, Rank:1777	SURESH BABU.SV H.T.No.443058, Rank:2784	KRISHNA KISHORE.IV H.T.No.443009, Rank:3728
MAHESH.G H.T.No.445799, Rank:466	SATISH.P H.T.No.442204, Rank:804	SRIHARI. A H.T.No.444539, Rank:1310	KRUPAKAR.PV H.T.No.444961, Rank:1794	SRINIVASULU.AL H.T.No.443643, Rank:2895	SUNIL KUMAR.B H.T.No.442413, Rank:3802
RAMA KRISHNA.CH H.T.No.446411, Rank:495	SURESH KUMAR.G H.T.No.443722, Rank:890	SUDHEER KUMAR.V H.T.No.443686, Rank:1553	SESHADHRI.NCK H.T.No.445153, Rank:2101	RAVINDRA.MVV H.T.No.445166, Rank:2910	RAGHUVEER.K H.T.No.445654, Rnak:3803
KRISHNA PRASAD.SP H.T.No.445992, Rank:578	RAM MOHAN H.T.No.400363, Rank:898	KRISHNA KISHORE.S H.T.No.443613, Rank:1692	KIRAN.KV H.T.No.442001, Rank:2104	SRINIVASA DORA.V H.T.No.445594, Rank:2966	RAGHAVENDRA.S H.T.No.459700, Rank:3931

NOTE: Long term and Intensive Batches Commence in the first week of September 1995. For application form and Prospectus, send Rs.50/- by M.O. only from 1-7-95 onwards.

-DIRECTOR

రిటైర్డ్ తాసిల్దారు కలిమిలి శ్రీహరి కుమార్తె పద్మజ; రవి. వీరి వివాహం ఇటీవల నెల్లూరులో జరిగింది.

పగటిదోపిడీలు

4 పేజీ కొరవ

మరమ్మత్తుల దోపిడీ. జనార్దన రెడ్డి గారు ముఖ్య మంత్రిగా వున్నప్పుడు జిల్లా రైతాంగానికి చేసిన మహోపకారం ఈ కార్యక్రమం. దాన్ని తమ పాలిట కల్ప తరువుగా మార్చుకున్నారు ఇంజనీర్లు.

ఈ పనులు శరవేగంతో జరిగాయి. ప్రపంచ బ్యాంకు ప్రమాణాలలో సగ భాగం నాణ్యత పాటించి వుండినా కనీసం మరొక పాతికేళ్ల పాటు ఈ మురుగు నీటి కాలువలు నెల్లూరు, కోవూరు తెల్లాలలో వేలాది ఎకరాల మాగాణి నీటి ముంపుకు గురి కాకుండా కాపాడి వుండేవి. కాని ఇంజనీర్లు, కాంట్రాక్టర్ల కక్కుర్తి ఫలితంగా అందు కోసం ఖర్చు పెట్టిన 15 కోట్లూ వృధా అయిపోయాయి.

కాలువల్లో తీయాల్సిన మట్టి పనిని రెట్టింపు చేసి ఎస్టిమేట్లు తయారు చేశారు. పైపైన లోడి, కట్టలు సర్ద బెట్టి పనై పోయిం దన్పించారు. అవసరమైన చోట తూములు, గిములు సక్రమంగా నిర్మించలేదు. మొన్నటి వానలకు వెల్లువ నీరు పారక కాలువకు రెండు ప్రక్కలా వుంటే పొలాలు మునిగి పోయాయి. చాలా చోట్ల కట్టలు తెగి, జారి పోయాయి. తూముల నిర్మాణం జరిగి వుంటే ఈ మట్టి కోతను నివారించి వుండవచ్చు. అది లేనందు వల్ల అంతా నష్టమే.

బిల్లుల పరిష్కారం సమయంలో ఎస్‌ఇ గారు ఈ లోపాలను గమనించి, పరిష్కారానికి ఆదేశించి వుంటే కొంతలో కొంత నష్టమైనా ఆగి వుండేది. కాని ఆయన, ఇతర అధికార్లు తమ పర్సంటేజీల లెక్కలు సరి చూసుకొని ఫైనల్ బిల్లులు చెల్లించేశారట. ఒక పనికి సంబంధించి క్రింది స్థాయి అధికారులు పెనాల్టీ క్రింద బిగ పట్టి వుంచిన మూడు లక్షల రూపాయల డిపాజిట్‌ను సైతం, ఎస్‌ఇ గారు రూల్సుకు వ్యతిరేకంగా చెల్లించేశారట.

ప్రపంచ బ్యాంకు నిధులు ఇంత పబ్లిక్‌గా దోపిడీ కావడం సహించరాని విషయం. సంబంధిత ఇంజనీర్లు తెలుగు దేశం నేతలకు సన్నిహితం కావడంతో వారి ఆటలకు అడ్డు లేకుండా పోతున్నది. పసుపు నీడలో నిలబెడితే ఎంత దోచుకున్నా అడిగే వాడే లేడన్నట్లుంది వ్యవహారం. ఎస్‌ఇ రాఘవేంద్ర రావు గారు త్వరలో రిటైర్ కాబో తుండడంతో పర్సంటేజీల మొత్తం అపరి మితంగా పెరిగి పోయిందట. గత ఏడాదిలో ఆయన పరిధిలో రెండు కోట్లకు పైగా నామినేషన్ పనులు ఇచ్చి నట్లున్నారు. టెండరు పనైతే 8 శాతం, నామినేషన్ పనైతే 25 శాతం లంచం చెల్లించాలట.

ఏమిటీ దుర్మార్గం? ఈ దోపిడీకి అంతం లేదా? ఎసిబిలు, విజిలెన్స్, ఎన్‌ఫోర్సు మెంట్‌లు ఏమి చేస్తున్నాయి?

జనవాణి

3 పేజీ కొరవ

హత్యారాజకీయాలు తగవు!

జిల్లా రాజకీయాల్లో హత్యా రాజకీయాలను తెలుగు దేశం పార్టీ వారు ప్రవేశ పెట్టారు. 19 తేది బుచ్చిరెడ్డి పాళెం మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోటంరెడ్డి వేణురెడ్డిని పాశవికంగా హత్య చేశారు. యువకుడైన వేణురెడ్డి హత్యను కాంగ్రెస్ నాయకులంతా ముక్త కంఠంతో ఖండించాలి. హత్యకు బాధ్యులైన వారిని అధికార పార్టీ రక్షించే ప్రయత్నం చేస్తున్నది. దీన్ని ఎదుర్కొ నేందుకు డిసిసి ఒక ప్రజా వుద్యమం చేపట్టాలి. లేకుంటే జిల్లాలో కాంగ్రెసు కార్యకర్తలు మనో ధైర్యం కోల్పోతారు. జిల్లా కాంగ్రెస్ పెద్దలు ఈ విషయంలో చొరవ చూపించాలి.

నెల్లూరు -పందిళ్లపల్లిఅరుణమ్మ

రొయ్యలు

2 పేజీ కొరవ

మందుల పై ఆధార పడడం వ్యర్థం. చెరువు నీటి యాజమాన్యంలోనే మెళకువగా వుండడం మంచిది. మేతల వాడకం మరీ జాగ్రత్త పడవలసిన అంశం. ఆరేడు నెలలకు పైబడి నిల్వ వున్న మేతలు మార్కెట్‌లో కొత్త బస్తాల్ల

పేపరు మిల్లులు

2 పేజీ కొరవ

వ్రాసుకునే తెల్ల కాగితం ధరలు గత 8 నెలల్లో 4 సార్లు పెరిగాయి. మొత్తం పేపరు పరిశ్రమలో తెల్ల కాగితం ఉత్పత్తి 50 శాతానికి పైగా వుంటుంది. సగటున ఒక పౌరుడు ఏడాదికి 3 కిలోల పేపరు వాడుతాడని అంచనా. ఆ లెక్క ప్రకారం తెల్ల కాగితం అవసరం ఎంత వుందో అర్థం చేసుకోవచ్చు.

బల్లార్‌పూర్ పేపర్ ఇండస్ట్రీస్ కంపెనీ ఎక్కువగా స్పెషాలిటీ పేపరు తయారు చేస్తుంది. వీరి ఉత్పత్తి సామర్థ్యం రోజుకు 300 టన్నులు. పెద్ద మిల్లులలో ఇది ప్రాధాన్యత కల్గినది. గత ఏడాది 150 శాతం అభివృద్ధి సాధించింది. ఐటిసి- భద్రాచలం, శేషసాయి పేపరు మిల్లులూ బాగా లాభా లార్జించాయి.

సణుగుడు

4 పేజీ కొరవ

వచ్చే వత్తిడిని తట్టుకొని సర్దుక పోగలిగారు. మొన్న గెల్చిన తెలుగు ఎమ్మెల్యేలకు అదీ చేత కావడం లేదు. పూళ్లలోకి వెళ్లి ప్రజలను కలసి మెప్పించే నేర్పు వారిలో లేదు; పాత కాలం ఎమ్మెల్యేల వలె తమ దగ్గరకు రేవరులై అసలు అడ్రసే లేకుండా పోతున్నారు శాసన సభ్యులు. ఇప్పటి ఎమ్మెల్యేల కాపురం అధిక భాగం హైదరాబాదులోనే! అన్ననే, వదిననే, అల్లుళ్లనే సేవించు కుంటూ; వారి దేవిడీలలో తారట్లాడుతూ కాలం గడిపేయడం నేర్చుకున్నారు వారు. నియోజక వర్గాలకు రావడానికి భయ పడుతున్నారు. గ్రామాలకు వెళ్ల కుండా వుండడానికి సాకులు వెతుకు తున్నారు. ఆరు నెలలోనే ఎమ్మెల్యేల పట్ల వ్యతిరేకతలు, విమర్శలు తలెత్తుతున్నాయి.

ఒక్క పర్వేపల్లి చంద్ర మోహన్ రెడ్డి తప్ప తరచూ నియోజక వర్గ పర్యటన చేస్తున్న ఎమ్మెల్యే జిల్లాలో కన్పడడం లేదు.

అందరు ఎమ్మెల్యేలూ హైదరాబాదు నివాసులై పోయారు. ఒక్క అభివృద్ధి కార్యక్రమంలో వీరు పాలు పంచు కోవడం లేదు. మొన్నటి మే నెల తుఫాన్‌కు జిల్లా రైతాంగం అంత తీవ్రంగా నష్టపోతే ప్రభుత్వం నుంచి చిసమెత్తు సహాయం సాధించలేక పోయారు ఎమ్మెల్యేలు. మంత్రి గారైతే ఏమి చేస్తున్నారో, ఎక్కడ వుంటున్నారో, ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో కూడా తెలియదు. నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కుమారుడుగా చెట్టు పేరు చెప్పుకోవడం తప్ప, తండ్రి నుంచి ప్రజా సేవా కార్యక్రమాల సాధనా నేర్పులో అణువంత కూడా అబ్బినట్లు లేదు మంత్రికి.

ఎమ్మెల్యేలు అడ్రసు కన్పడరు; జిల్లా అధికారు లందరూ అనుభవ శూన్యులు. పరిపాలనా యంత్రాంగమే నిర్వీర్యమై పోయింది. ఆరు నెలల్లోనే ఇంత అధ్వాన్నమైతే, ఐదేళ్ల వీరేమి నిలువ గలరు జనంలో?

నెల్లూరు ముచ్చట్లు

5 పేజీ కొరవ

ఎన్నికలకు చాలా విస్తృత స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. తమిళ నాడు నుంచి అదనపు సిబ్బందిని తెప్పిస్తున్నారు. సమస్యాత్మక గ్రామాలలో ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులను నియమిస్తారు. రౌడీ షీటర్లను ముందుగానే అరెస్ట్ చేశారు.

జిప సమావేశం వాయిదా

19తేది జరగ వలసిన జిల్లా పరిషత్ సమావేశం ఏ కార్యక్రమాలు, చర్చలు లేకుండానే వాయిదా పడింది. మంత్రి, కలెక్టరు, అధ్యక్షురాలు డాక్టర్ నాగ భూషణమ్మలు ముగ్గురూ అనుభవం లేని వారు కావడంతో ఆనం వెంకట రెడ్డి, స్వర్ణా వేమయ్యలకు సంతాపం తెలియజేసే విధం నిర్ణయించలేక సమావేశం వాయిదా వేశారు. సంతాప తీర్మానం ప్రవేశ పెట్టకుండానే, వారికి శ్రద్ధాంజలి ఘటించ కుండానే, వారి మృతికి సంతాపంగా సమావేశం వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి వెళ్ళిపోయారు అధ్యక్షురాలు. పాపం సభకు వచ్చిన ఎమ్మెల్యేలు, సభ్యులు తెల్ల ముఖాలు వేసుకొని తిరిగి వచ్చేశారు.

ఇంత అనుభవ రహితంగా సమావేశాలు నిర్వహిస్తే ఎట్లండీ అధ్యక్షుల వారూ?

మద్రాసులో నెల్లూరు విద్యార్థి ప్రతిభ

తమిళనాడు పదవ తరగతి పరీక్షల్లో, నెల్లూరుకు చెందిన ముకుందల విశ్వనాథ్ అనే విద్యార్థి తెలుగు సబ్జెక్ట్‌లో స్టేట్ ఫస్ట్ వచ్చాడు. ఆ పిల్ల వాడికి తెలుగులో 200 మార్కులకు 166 వచ్చాయి.

విశ్వనాథ్, నెల్లూరీయుడు శ్రీ ఎం. వేణు గోపాల్ మనుమడు. వేణుగోపాల్ అంటే, టౌన్‌లో మొట్ట మొదటి బ్రాందీ షాపు నడిపినవారు. 1950లోనే ఆయన బ్రాందీ షాపు ప్రారంభించారు. నిజాయితీ పరుడు, సంస్కారి. ఇప్పుడు మద్రాసులో వుంటున్నాడు. విశ్వనాథ్ 6తరగతి వరకు బాలాజీ నగర్‌లోని స్వామిదాస్ స్కూలులో చదివాడు. ఆ తర్వాత మద్రాసులోని సర్ ముత్త వెంకట సుబ్బారావు స్కూలులో చదువుతున్నాడు.

పరాయి రాష్ట్రంలో నెల్లూరు జిల్లా ప్రతిష్ఠ పెంచిన ఆ పిల్ల వాడికి మా అభినందనలు.

శివారెడ్డి పద్యాలు

ఆచార్య రంగా

ఆంధ్రరాష్ట్రమునకు ఆరాధ్యదైవమ్ము
రైతు లోకమునకు రక్షకుడు
అస్తమించి పోయె ఆచార్య రంగాదా
నింతలోనె యముడు గొంతుకోసె

స్వర్గీయ స్వర్ణావేమయ్య

మంచివాడు మట్టుమర్యాదగలవాడు
కల్లలేని పచ్చి కమ్యూనిస్టు
మట్టో కలిసిపోయె మా స్వర్ణావేమయ్య
ఇంతలోనె కాలం ఎంత మార్పు

50 ఏళ్ళ క్రితం

3 పేజీ కొరవ

అంటె జిల్లా అసెంబ్లీ పని జేయడం లేదు గాబట్టి, ఆ కార్యదర్శి కదలడు కాబట్టి, కదల వలెననే వుద్దేశం గూడ లేదుగాబట్టి, కదల కుండా వుండడమే ఆయన అభిప్రాయం గాబట్టి రాఘవయ్య గారు వేరే పిలుస్తున్నారని వూహించవచ్చు. దీనికంటె అధ్యక్షుడన్నా అసెంబ్లీ సమావేశం జరిపి మరొక కార్యదర్శి నెన్నుకొని అందరిని కలుపుకొని [illegible] నడిపిస్తే బాగుంటుందని మా సలహా.

పంచాంగం

జూన్ తిథులు

జ్యేష్ట బహుళ

తే 24 శని ద్వాదశి రా.గ. 11.10 వ
తే 25 ఆది త్రయోదశి రా.గ. 12.56 వ
తే 26 సోమ చతుర్దశి రా.గ. 2.55 వ
తే 27 మంగళ అమావాస్య రా.గ. 5.00 వ

ఆషాఢశుద్ధ

తే 28 బుధ పాడ్యమి పూర్తిగ
తే 29 గురు పాడ్యమి ఉ.గ. 6.50 వ
తే 30 శుక్ర విదియ ఉ.గ. 8.24 వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ



...లీలావతి చిత్రంలో హీరా, అరవింద్ మహేష్

రఝాన్సీలో వాణి విశ్వనాథ్ డబుల్ యాక్షన్!

"తల్లిదండ్రులను [illegible] గురి చేసిన దుష్ట శక్తుల ఆట కట్టించే [illegible] పతిగా వాణీ విశ్వనాథ్ ద్విపాత్రలు [illegible]స్తుంది", అన్నారు టైగర్ [illegible]ప్పారావు. ఈయన గతంలో చాలా చిత్రాలకు స్టంట్ మాస్టర్‌గా పని చేశాడు గనుక "ఝాన్సీ" చిత్రంలో మార్షల్ ఆర్ట్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. శరత్ బాబు, ప్రసాద్ బాబు, గిరిబాబు, సుధాకర్, రాళ్ళపల్లి, సారథి, మోహన్, వినోద్, జీవా, చలపతి రావు, వై. విజయ, సిల్క్ స్మిత, డిస్కో శాంతి, శ్రీలత వగైరా ఇం.ద.ధారి

అక్కుమ్ బక్కుమ్

యమలీల చిత్రంలో ఆలీ ఊతపదం అక్కుమ బక్కుమ్; అదే వ్యూహ్ క్రియేషన్స్ చిత్రం పేరైంది. ఆలీ ద్విపాత్రధారి. యువరాణి, కోట శ్రీనివాస రావు, భరణి, బ్రహ్మానందం, బాబూ మోహన్, గుండు హనుమంత రావు, అశోక్ కుమార్, శ్రీలక్ష్మి, జయలలిత, అన్నపూర్ణలతో పాటు డాక్టర్ జి. సమరం కూడా నటిస్తారట. కొల్లి రామకృష్ణ దర్శకుడు.

హాళ్ళలో ప్రేక్షకుల సంఖ్య ఎందుకు తగ్గుతూంది?

"ప్రేక్షకులకు విసుగు [illegible] రీతిలో సినిమాలు తీయకూడదు" అనే వారు కీ.శే. కె.వి. రెడ్డి. సినిమా అనేది సమష్టి కృషి. కాని, ఆ కృషిలో నటీనటుల భాగం ఎక్కువ ఉంది. హీరో పది మంది దుర్మార్గులను ఇట్టే చిత్తు చేసే సన్నివేశాలను ఇంకా ఎన్ని చిత్రాలలో చూస్తారు - పోలీసుల ప్రమేయం ఏ మాత్రం లేకుండా? ఒకే రకమైన కథా వస్తువు. ఒకే తీరు సంభాష [illegible]చ్చారణ. ఒకే బాణీలో నటన - ఇంకా ఎన్ని చిత్రాలలో చూస్తాం? ఎంత కాలం ప్రేక్షకులు భరించ గలరు? కొత్త దర్శకులు ప్రవేశించి ఏదైనా కొత్త ఒరవడిని ప్రవేశ పెడ్తారను కుంటే, వాళ్ళు కూడా బాక్సాఫీను సూత్రం పేరున పాత చింత కాయ పచ్చడినే గుప్పిస్తున్నారు. హరికథలు, బుర్ర కథలు, వీధి నాటకాలు - ఇత్యాది ప్రాచీన కళా రూపాలను వెనక్కు తోక్కేసి, ఒకప్పుడు సినిమాలు జనాకర్షక మయ్యాయి. కాని, నేడు ప్రేక్షకుల సంఖ్య అంత కంతకు ఎందుకు తగ్గుతోంది? ఇప్పటి పెరిగిన టిక్కెట్ల రేట్లలో కుటుంబ సమేతంగా ఒక సినిమా చూడాలంటే రూ. 100 నుంచి [illegible] దాకా ఖర్చవుతోంది. ప్రేక్షకుల సంఖ్య తగ్గి పోవడానికి శాటిలైట్ టి.వి.లు, [illegible] వీడియోలు కారణాలుగా సినిమా ప్రముఖులు చెప్పు కుంటున్నారు.

నటనలో కొత్త దనం లేదు. నటీనటుల ఇన్‌వాల్వ్ మెంట్ [illegible] లేదు. ఏదో కొంప మునిగి[illegible] హడావుడిగా రీళ్లు చుట్టేయడం ఈ పరిస్థితుల్లో సృజనాత్మక శక్తి ఎక్కడ ఏడ్చింది? కాని, ఈ విషయాలు రాయకుండా "నటీనటులు నిద్రాహారాలు మాని, రాత్రింబవళ్లు రిస్క్‌తో ఫైట్ చేశారు. కథ మీద ఆరు నెలలు కృషి చేశారు. పాటలు వీనుల విందుగా ఉన్నాయి. ఛాయాగ్రహణం నేత్ర పర్వంగా ఉంది. సెట్లు భారీగా ఉన్నాయి. కోట్లలో ఖర్చు పెట్టారు" వంటి భట్రాజు పొగడ్తలు ఇంకా వ్రాయడానికి సినిమా పత్రికల వారికి విసుగెత్త లేదా? అసలు వీళ్లిప్పుడు ఇస్తున్న న్యూస్‌లోనే నవ్యత లోపించింది. భావ దారిద్ర్యం రాజ్యం చేస్తున్నది?

> **డిష్‌లు, వీడియోలు కారణం కానే కాదు - భావ దారిద్ర్యమే అసలు నిజం!**

ఆలు మగలు

సాగర్ దర్శకత్వం వహించే "ఆలు మగలు" చిత్రంలో సుమన్, [illegible], ఆమని, బ్రహ్మానందం, కోట శ్రీనివాస రావు, సత్యనారాయణ, సుధాకర్, శ్రీహరి, విజయ లలిత పాత్రధారులు. సంగీతం: ఎం.ఎం. శ్రీలేఖ.

టి.వి. సీరియల్స్

జై వీరహనుమాన్

పద్మాలయా సంస్థ సి.ఎస్. రావు దర్శకత్వంలో 100 భాగాల హిందీ టెలి సీరియల్‌ను నిర్మిస్తోంది. శ్రీరాముడుగా అరుణ్ గోవిల్, సీతగా బెంగాలీ నటి దేబశ్రీరాయ్ నటిస్తున్నారు.

లవకుశ

వి.మధు సూదన రావు దర్శకత్వం వహించే హిందీ "లవకుశ"లో జితేంద్ర శ్రీరాముడు.

నమోదు చేయబడిన కొన్ని చిత్రాల పేర్లు

ఎం.ఎస్. ఆర్ట్ మూవీస్ "ఏమె! తలుపు తీయ్", సాధన ఆర్ట్ మూవీస్ "విడివండి బాబూ!" ఎ.ఆర్. ఫిలిమ్స్ "టేక్ ఇట్ ఈజీ"

నాయుడు గారి పాటతో గాంధీ గారి మనసు కరిగింది!

[జమీన్‌రైతు పత్రికతో, జమీందారీ ఉద్యమంతో ఆచార్య రంగా గారి అనుబంధం ప్రగాఢమైనది. ఆ జ్ఞాపకాలను ఆయనే వ్రాసు కున్నారు. స్వర్ణోత్సవ సంచికలో ప్రచురితమైన ఆ వ్యాసాన్ని ఇప్పుడు పునర్ముద్రిస్తున్నాము]

అది మద్రాసులోని విశ్వ విద్యాలయ స్థాయి పొందిన ప్రసిద్ధ పచ్చయప్ప కాలేజి ఆక్టింగు ప్రిన్సిపాల్‌గా నేను సోదర ప్రొఫెసర్లతో ముచ్చటిస్తున్న సమయం. పిచ్చిరెడ్డి ఎం.ఎ. వచ్చినారనిరి. ఏదో వుద్యోగానికో, మరెవ్వరికైనా యం.ఎ. చదువుకోడానికై సీటు కొరకో వచ్చినారను కుంటూ, పిల్చుక రమ్మన్నాను.

నిటారుగా వున్నాడు. నిమ్మపండు ఛాయ, అందమైన మోము, సులలితమైన చిరునగువుతో వచ్చిరి. తమది నెల్లూరు; తాము 'జమీన్‌దారీ రైతు' పత్రికకు సంపాదకులు; తామంతకు ముందొక పత్తరం వ్రాసిరి; జమీందారీ దురంతాల గురించి రైతుల తరఫున తమ పత్రిక బైలుదేరినది - అంటూ పల్కు చుండిరి "శ్రీ రామా నాయుడు మీకు తోడు కదా? ఆ మధ్య కలిసిరి. మా వ్యవహార మంతా కోర్టులలో వాజ్యాలకు సంబంధించి నట్లున్నదే! ఏదో ఒక్క జమీందారు మీద మీరున్న వ్యవహారం; అలాంటి పైవేటు లావాదేవీలలో, నాబోంట్లు తలదూర్చుట అంత మంచిదా? అన్నానే నాయుడు గారితో!

"అందుకు మాత్రమే కాదండీ మేము పత్రిక పెట్టుతున్నది. అలాంటి జమీందారు లెందరో, వారివల్ల ఎన్నెన్ని ప్రదేశాలలో ఎందరెందరో మా లాగానే కష్టాలు నష్టాలు పొందు తున్నారో వారందరినీ బలపరుస్తూ వుండడానికే, అలాంటి జమీందారుల దుండగాలను యెదిరించడానికే యీ పత్రికను ప్రారంభిస్తున్నాము" అన్నారు వారు. "మీరేమో విద్యాధికులు, ఈ పత్రికా సంపాదకత్వం వుద్యోగం కొరకా, మన రైతుల రక్షణయే మీకు ప్రధాన లక్ష్యమా?" అంటి!

"శ్రీమతి పొణకా కనకమ్మ నెరుగు దురుగదా; ఆమె ఆస్తుల నన్నిటినీ, దిగమ్రింగు తున్నారీ వెంకటగిరి సంస్థానపు ఉద్యోగులు. ఆమె మా వదిన గారు. మేమంతా మహాత్ముని అనుచరులం. నాయుడు గారు 1920 నుండి జాతీయోద్యమంలో, మా అందరికీ ఆత్మీయులు. బ్రిటీషు సామ్రాజ్యం వల్ల ప్రజలందరికీ కల్గు బాధలు నివారించడానికై, సహాయ నిరాకరణోద్యమం సాగిస్తూ వుంటే, ఆ సామ్రాజ్యాధి కారమును తమ సొత్తుగా చేసుకొని యీ జమీందారు, వారి క్రింద వుంటున్న రైతులను మరెంతో బాధిస్తున్నారండీ. "మాకొద్దు యీ తెల్ల దొర తనము" అంటూ, మా పల్లెపాడు ఆశ్రమంలో గర్జిస్తూ వుంటే; మా రైతుల బాధలను, గ్రామోద్యోగిగా, కాంగ్రెసు వాదిగా, రైతుగా వుండిన నాయుడు గారు "మా కొద్దీ జమీందారీ పొందు. వో దేవా, మా ప్రాణాల పై పొంచి, మానాలు హరియించు యీ జమీందారీ పొందు, మాకొద్దు, మాకొద్దు" అంటూ పాటలు వ్రాస్తూ పాడుతూ వుంటే, స్వంత కుటుంబంలో, మా భూములలో, గ్రామంలో చిచ్చు పెట్టిన జమీందారీ పెత్తనం పైన, దేశం కొరకై గాంధీజీ సామ్రాజ్య శక్తి పైన దండెత్తితే, రైతు, కూలీల రక్షణ కై మేము దండెత్త వద్దా అన్నాడాయన. సరే, అనుకున్నాము మేము" అన్నారు పిచ్చిరెడ్డి.

> **జమీన్‌రైతుతో ఆచార్య రంగా అనుబంధం - జ్ఞాపకాలు!**

"నేనీ కాలేజీలో వున్నానే" అన్నా.

"అదే గదా మాకొక అండ. మీరిప్పుడు ఈ మద్రాసు ప్రభుత్వానికి ఆర్థిక సలహాదారు. రైతులు, కూలీలు ఎన్నెన్ని యిబ్బందులకు లోనై వున్నారో రిపోర్టులు వ్రాస్తున్నారు. దిన, మాస, వార పత్రికలలో ప్రచురిస్తూ వున్నవి. కనుక మీకు మా జమీందారీ రైతుల కష్టాలను తెల్పుతుంటాము. మీ ప్రతిష్టను చేర్చి, మా బాధల గురించి పత్రికలు వ్రాస్తూ వుంటే, యిటు ప్రభుత్వానికి, అటు మహాత్మునికి మీరు తెల్పుతూ వుంటే, మాకెంతో బలం కల్గుతుందని నాయుడు గారు మాకు చెప్పిరి; నన్ను మిమ్ముల కలుసుకో మన్నారు.

"వారే యెందుకు రాలేదు" అన్నా!

"కోర్టులలో యీ జమీందారు వుద్యోగులతో సత మత మౌతున్నారు" అన్నారు.

"నన్నే వారెందుకు కలియ మన్నారు?"

"ఆ మధ్య మీరు నెల్లూరులో గాంధీ జయంతికి వచ్చిరి గదా? మీ ధోరణి వారికి నచ్చినది. అంతకు ముందు ఒంగోలు కరువు నివారణ వుద్యమాన్ని నడిపినారట. అప్పుడు మీరు ఐ.సి.ఎస్. రెవిన్యూ బోర్డు మెంబర్లను ధిక్కరించిరట. కరువు నివారణ పనులు ఆ వుద్యోగుల చేతనే చురుకుగా, విస్తారంగా జరిపించారట. ఈ గవర్నర్లకు మీరంటే భయమట. మహాత్ముడికి మీ ఆర్థిక శాస్త్ర రచనలు మెప్పు అట. మీరే యీ జమీందారులను యెదిరించ గలరు" అంటూ మా నాయుడు గారు చెప్పుతూ వుంటారు. మా కనకమ్మ గారికి చాలా యిష్టము" అలాగా ప్రారంభమైనది మా స్నేహితము. యిరవై అయిదు సంవత్సరాల కుటుంబ సఖ్యత్వము, రైతు ఉద్యమ సౌభ్రాతృత్వము, పొణకా వారితో, నాయుడు గారితో.

వచ్చినారొక ప్రొద్దుట, అంత యెర్రటి ఖద్దరు తలపాగాతో, మాంబళంలోని మా గృహానికి! అట్లె యెత్తులేరు. అందచందాలు ఆ తలపాగా క్రింద కనపడ్డం లేదు. తాంబూలపు చురుకు దనం వున్నది.

"విసుగెత్తు తున్నదండీ. బ్రిటీషు వారి దుండగాల గురించే పల్కడం, పాడడం. గ్రామాల్లో దిక్కు



జాలని బీదజనాలు యీ జమీందార్ల పెత్తనంలో నలిగి పోతున్నారు. మీ రైత్వారీ రైతుల కష్టాలొక లెక్కా! మా జమీందారీ రైతుల జీవితం దుర్భరమై పోతున్నది. పోతే ఆ బ్రిటీషు పెత్తనం, యీ జమీందారీ పెత్తనం ఒకేసారి పోవాలండీ! లేకుంటే మా కాంగ్రెసు వారిని స్వరాజ్యం వచ్చిం తరువాత, యీ జమీందారులు కొనేస్తారండీ! అప్పుడింకా మా కష్టాలు పెచ్చు పెరుగుతాయి" అన్నారు.

అలా మాట్లాడుతూ, పాట ప్రారంభించారు! ఏమి ఆ కంఠం, ఆ వుద్ధృతమైన పాటల మాటలు; ఎటిని మించిన ఆ స్వరాల పల్కులు; భారతి దేవిని పిల్చినా, యిద్దరం వారి పాటలు


కొరవ 11 పేజీలో

హోటల్ శివప్రియ ఏ.సి.

పొగతోట సెంటర్, ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్లు: **27111, 27112, 27113, 27114**







25.6.1995 తేది

7

వ వార్షికోత్సవం
శుభసందర్భంలో

మరింత అందంగా శోభాయమానంగా తీర్చిదిద్దడమే కాదు-
మరిన్ని గదులతో విస్తరణ జరుపుకొని మీ సేవకై పునరంకితమౌతున్నది
నెల్లూరులో మరే హోటల్‌లోను లేని ఇండోర్ కార్ పార్కింగ్ సౌకర్యం అదనపు ఆకర్షణ.
శుచి, శుభ్రత, సర్వీసు శివప్రియ సహజసేవలే కదా!

రండి, ఆతిథ్యం స్వీకరించండి



24 గంటలు వేడి నీటి సదుపాయము
ప్రతి రూముకు స్టార్ టి.వి. కనెక్షన్
లిఫ్ట్ సౌకర్యం

వ్యవస్థాపకులు
చెరుకుపల్లి పిచ్చిరెడ్డి

చెరుకుపల్లి పద్మనారాయణరెడ్డి
మేనేజింగ్ పార్టనర్



స్వర్గీయ డాక్టర్ పి. రఘురామరెడ్డి స్మారకార్థం నిర్వహించిన ఉచిత నేత్ర చికిత్సా శిబిరంలో రోగులకు అద్దాలు పంచి పెడుతున్న సామంతు సుబ్బారెడ్డి. ప్రక్కన డాక్టర్ మహేష్!

నాయుడుగారి

9 పేజీ కొరవ

ఏంటిమి. మాటలను మ్రింగితిమి! ఆపిన క్షణంలో ఆరడుగులకు మించి పెరిగి పోతున్నారు! ఆ వెంకటగిరి అడవులు మా మనసు ముందుకు వచ్చినవి. ఆ రైతుల పశువుల మందలు బందెలు దొడ్లల్లో, రొప్పుకుంటూ ఆకలితో కన్పడు చున్నవి. "దారిడొంకలు లేని పూర్ళన్నా" అంటున్నారు నాయుడు గారు. జింకలు, లేళ్ళు పంటల పాడు చేస్తుంటే, రైతో, కూలో వడిసెలతోనే, బరిసెలతోనే అదిలిస్తుంటే పడ గొట్టితే, మోయలేనంత జరిమానాలు. అందమైన ఆడబడుచు, ఉద్యోగి కంట బడ్డదా ఆ వూరికి ముప్పే! రోషమున్న రైతు వున్నాడా- వాని పైరు దగ్ధమే! పాలిచ్చే పెద్ద పాడుగు ఆవు అందిందా, వుద్యోగులకు అందించాలసిందే. రైతులు కూలీలంతా జమీందారులు పరవ వేటకు వస్తే, తప్పెట్లు, డబ్బాలు, వడిసెలు, యీటెలు తేవాలి! పులిని జమీందారుతో వున్న కలెక్టరు వగైరాల ముందుకు చేర్చాలి. వారి తుపాకి గుండు, పొరపాటున తమలో యెవ్వరి పైన పడినా, నోరు మూసుకుని వుండాలి; గొప్ప మృగం ఎవ్వరినైనా కొట్టిందా, కరిచిందా, చంపిందా గప్‌చిప్ గనే నడవాలి; చచ్చిన మృగాలను దివాణం వారికే అందించాలి. మిగతా వారికి, రైతు కూలీల యిండ్లల్లో, విందులు సాగించాలి. పంటలు పోయినై, పశువులు చచ్చినై, యింటి ఆవిడకు ప్రసవ వేదనలు, దిక్కేది, మందేది, కరవు రక్షణేది, ఆస్పత్రులు జమీందారీ వుద్యోగులకే, అంతా దివాణం వారికే! ఇంకెన్నో, హృదయ విదారకంగా వుండే కృషీవలుల కష్టాలను తన కవనంపు అద్దాలలో మాకు చూపెట్టిరి. భారతి దేవి ముఖమంతా దుఃఖంతో కందిపోయింది. వాగ్దానం చేశాం నాయుడు గారికి - మా శక్తి కొలది వారిని, వారి పత్రికను బలపరుస్తామని! తాను శ్రీమతి కనకమ్మ గారితో త్వరలో కలసు కొందునన్నారు. త్వరలోనే దేశ దేశాల్లో పర్యటించి, పెద్ద చదువులు బొంది కళకళ లాడుతూ వున్న భారతి దేవిని చూస్తూ, సౌందర్య పిపాసియైన ఆ రైతు కవీంద్రుడు ఆమెను తమ బిడ్డగా "యీమే మా భారతి దేవండి, ఈనాటి నుండి" అంటూ వో ఆశుకవిత్వం అల్లినాడు.

గాంధీజీ యెదుట నాయుడుగారిపాట

1933 డిశంబరాంత మందు, మహాత్ములు ఆంధ్రకు, వెంకటగిరికి వచ్చిరి. వారి వద్ద మా పైన కొందరు ఆంధ్ర కాంగ్రెసు పెదలు వ్యాజ్యం వేసిరి. జమీందారులపై అకాలంగా జగడాలు పెంచి, జాతియోద్యమానికి బలహీనత కల్గిస్తున్నా మన్నారు. గాంధీజీకి మా వుద్యమం తలనొప్పి కల్గిస్తున్న దంటూ వుండినారు.

ఆయన హృదయం నాకు యెరుకే! ఐనా వారి నుండి రైతుల సమక్షంలో మా వుద్యమానికి ఆశీర్వాదం పొందాలి గదా?

కటికినేని వారి యింట్లో వున్నారు వారు.ఆ సోదరుల స్త్రీలను, జమీందారీ వుద్యోగుల వల్ల బాధితులైన స్త్రీలను మహాత్మునికి పరిచయ పరిచిరి భారతి దేవి! దెబ్బలు తిన్న గోవింద రెడ్డి ప్రభృతులను నాయుడు గారు వారి యెదుట బెట్టిరి. నేను రైతుల గోడు వినిపించితిని. "అడవులు, నీటి వనరులు, బంజర్లు, గ్రామ కంఠాలు ప్రజలందరివి. అవి ప్రభుత్వ పెత్తనంలో వుండాలి గాని, జమీందారుల ప్రైవేటు ఆస్తులు కాగూడదు కదా? రైతాంగపు పశువులను వీధులలోనే. దొడ్లులందే బందీ చేయనివ్వచ్చునా? యీ రాజాలే రోజు రోజుకు శిస్తులు పెంచుతూ, శాసన ధిక్కారం చేయడం రాజుల హక్కా? శాంతి యుతంగా, రైతు ఉద్యమం నడుపు కోవడం తగదా? బ్రిటీషు వారి అండను చేరి యిన్ని అన్యాయాలు చేస్తుంటే, కొందరు జమీందారులు అప్పుడప్పుడు కాంగ్రెసును బలపరుస్తున్నారని రైతుల మరువ దగునా?" అంటున్నా నేను. మధ్య మధ్యలో కూనిరాగం వినవస్తూనే వుంది.

ఏమిటన్నారు మహాత్ములు? నేను నాయుడు వంక చూచితిని. భారతిదేవి "వారే మా రామా నాయుడు గారు, ఈ బక్క రైతులకు, మాకు, తమ పాటల ద్వారా, ధైర్యం పూరించు వారు" అన్నారు.

"పాడమనండి ఆ పాట" అన్నారు గాంధీ గారు. పాడడం మొద లెట్టినారు, కఠియవాడ రైతు పాగాతో, వొక్కటి- మా కొద్ది జమీందారు పొందు, రెండు తుమ్మెదా మూడు - చిలక. మహాత్మునికి తెలుగు తెలియదు; రైతాంగపు హృదయ వేదనంతా నాయుడు గారి ధ్వనులలో మహాత్మునికి అందింది. నా వంక తిరిగారు. "రంగా, యీ జమీందారీ పెత్తనం పోవలసిందే. చెప్పు. మీ నాయుడుకు, రైతులకు నా ఆశీర్వాదములు మీకున్నవి; రామా, రంగా, భారతి బాటలో నడవండి" అన్నారు. అనాడే, రైతు లోకం జమీందారుల నుండి, విముక్తి పొందింది అనుకున్నాం మేమంతా!

1930 - 34 సెంట్రలు అసెంబ్లీ ఎన్నికల్లో నాయుడు, కనకమ్మ నన్నే బలపరచిరి. మమ్మెదిరించు రెడ్డి, చౌదరులతో నాకుమ పనిలేదనిరి. ఇచ్చినారు సమాధానం ప్రశ్నించు వారికి - "మా రంగా గారు రైతుల మనిషి కనుకనే, వెంకటగిరి రాజా, జిల్లా బోర్డు రెడ్డి, తాలూకా బోర్డుల దొరలు, కాంగ్రెసులోని పైపై రాచకీయ అంతస్తుల వారు ఆయన్ను యెదిరిస్తున్నారు. మాది మహాత్ముని కాంగ్రెసు. మమ్మెదిరించు వారిది మునుగులోని పెట్టుబడి దారులు. జమీందారుల కాంగ్రెసు" అపుడు పాడుచుండినారు. పాడించినారు నాయుడు గారు తమ పాటను - "రైతుకే వోటివ్వవలె నన్నా" ఆ నినాదం పల్లె పల్లెలో ప్రతిధ్వనించి పోయింది. రైతు ప్రతినిధే నీ కష్ట సుఖముల తెల్ప గలడన్నా అని నాయుడు గారు తన అమృత గళంతో ఘోషిస్తూ వుంటే, రైతులు మా మాట లందు మనసుంచినారు. మా కందరికీ నాయుడు గారి పాటా మాటా ఎనలేని బలం కల్గించి విజయం అందించింది.

1930లో నేను మహాత్ముని ఉప్పు సత్యా గ్రహోద్యమాన్ని బలపరిచితి. వారి అనుమతి పొంది, వుద్యోగాలన్నిటి వీడితి. మద్రాసు నివాసము వదిలితి, నిడుబ్రోలులో మా పొలంలో, గో భూమిగా మా పశువుల కొష్టమును మార్చితిమి. అందే భారతి దేవి తన కాపురము, గాంధేయ ధోరణిలో నడుపు కొనుటకు పూనుకొనిరి. దానికున్న మట్టి దారిని పోతన రోడ్ అనుకున్నాము.

1931లో భారతిదేవి తెనాలిలో విదేశీ వస్త్రాలపై, సారా కల్లు దుకాణాల పై పికెటింగు చేయు కాంగ్రెసు స్త్రీల శిబిరానికి అధిపతి ఐరి. అటులే, కనకమ్మ గారు నెల్లూరు క్యాంపును సాగించిరి.

నేను ఇంగ్లండులో, ప్రథమ రౌండు టేబులు కాన్ఫరెన్సును యెదిరిస్తూ, మహాత్ముడు లేకనే అట్టి కాన్ఫరెన్సు జరుపుట భారత జాతికి అవమానమని గొప్ప ప్రచారం చేసి, గాంధీ - యిర్విను వొడంబడిక చేయు సమయానికి భారత దేశానికి వచ్చి, గాంధీజీ ఆశీర్వాదముల తిరిగి బొందితిని. ఇప్పుడేమి చేయ బోతున్నావని మహాత్మ లడుగగా, శిస్తుల భారంతో బాధితులైన ఆంధ్ర రైతుల రక్షించడానికి, జమీందారీ రైతులు, అటు బ్రిటీషు పెత్తనం యిటు జమీందారీ పెత్తనం వల్ల బాధితులై వున్నారు. వారి నెట్లా సేవించడమో నిర్ణయించ బోతున్నాను అంటిని.

నెల్లూరు సంగతులు

4 పేజీ కొరవ

రేబాల సుజాతమ్మ సంతాప సభ

దివంగత రేబాల సుజాతమ్మ సంతాప సభను వర్థమాన సమాజం 17 తేది టౌన్‌హాల్‌లో ఏర్పాటు చేసింది. సాహితీ వేత్త డాక్టర్ బెజవాడ గోపాల రెడ్డి అధ్యక్షించి మాట్లాడారు. ఆదర్శ గృహిణిగా, ధర్మగుణ ప్రపూర్ణగా సుజాతమ్మ పుట్టినింటికి, మెట్టినింటికి కీర్తి ప్రతిష్టలు తెచ్చినట్లు చెప్పారు. శుభప్రదమ్మ, సుజాతమ్మ లిరువురూ వెంట వెంటనే కాలధర్మం చెందడం పట్ల మాజీ స్పీకర్ రేబాల దశరథ రామరెడ్డి ఆవేదన వ్యక్త పరిచారు. వర్థమాన సమాజం అధ్యక్షులు పి.వి. రమణా రెడ్డి సుజాతమ్మను సేవా తత్పరులుగా అభి వర్ణించారు. ఆమె నిర్మించి ఇచ్చిన శ్రీ కృష్ణ మందిరం ద్వారా నెల్లూరీయుల హృదయాల్లో ఆమె సదిలంగా వుంటారన్నారు. ఏనాడూ గడప దాటి బయటకు రాని సుజాతమ్మ పొగడ్తలకు ప్రచారాలకు అతీతురాలని కొండా బలరామ రెడ్డి చెప్పారు. గోను కొండ వెంకట సుబ్బయ్య, సిసి సుబ్బరాయులు, దుగ్గిశెట్టి వెంకట రమణయ్య సభలో మాట్లాడారు. చివరన సంస్థ కార్యదర్శి టి.వి. నరసింహం వందనాలు చెల్లించారు.

ఉచిత నేత్ర చికిత్సా శిబిరం

స్వర్గీయ డాక్టర్ పి. రఘురామ రెడ్డి తృతీయ వర్థంతిని పురస్కరించుకొని ఆయన కుమారుడు డాక్టర్ పి. మహేష్ రెడ్డి ఉచిత నేత్ర చికిత్సా శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో 250 మంది రోగులను పరీక్షించారు. 152 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించి వాటిని వుచితంగా షుగర్ ఫ్యాక్టరీ మాజీ ఛైర్మన్ సామంతు సుబ్బారెడ్డి చేతుల మీదుగా అందించారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా ఉచిత నేత్ర చికిత్సను నిర్వహిస్తానని డాక్టర్ మహేష్ రెడ్డి చెప్పారు.

నక్సల్స్

మొదటి పేజీ కొరవ

సమర్థించు కుంటున్నారు. అయితే విశ్వాసాన్ని నక్సలైట్లు నిలుపుకున్న దృష్టాంతా లేమైనా ఉన్నాయా? లేవె నక్సలైట్లు స్వేచ్ఛను దుర్వి నియోగం చేయరనే భావిస్తున్నానన్నది ఎన్టీఆర్ ఉవాచ. చెన్నారెడ్డి హయాంలో జరిగిన సంఘటనల్ని ఎన్టీఆర్ అప్పుడే మరచి పోయారా? నక్సలైట్లు పట్టిగ్గా ఊరేగింపులు జరిపి బహిరంగ సభలు నిర్వహించారు. వారి ఖర్చులకు బలవంతంగా నిధులు వసూలు చేశారు. వారి అవసరాలకు మించి మారణా యుధాల్ని సమకూర్చు కున్నారు. తెలంగాణాలో రాష్ట్ర ప్రభుత్వానికి పోటీగా సమాంతర వ్యవస్థను నడిపారు. ఇవన్నీ ఎన్టీఆర్‌కు గుర్తు లేకపోతే పోలీసుల అధికారుల్ని అడిగైనా తెలుసు కోవాలి కదా! అదేమంటే డిజిపి ఎవరు? నక్సలైట్ల గురించి మాట్లాడే హక్కు అతని కేముంది? ఏది చేసినా రాష్ట్రాధినేతగా మేమే నిర్ణయించాలి? అంటూ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం చిన్న పిల్లాడి చేష్టలా వుందే తప్ప బాధ్యత గల ముఖ్యమంత్రి హోదాకు తగినట్లు లేదు. నిషేధం సడలింపు తర్వాత జరిగే పరిణామాలకు బాధ్యులెవరు? కడుపొచ్చినా, కక్కొచ్చినా బాధపడేది, బాధ్యత వహించాల్సిందే పోలీసులే కదా! నక్సలైట్లు తూటాలు గురి పెడ్తే ముఖ్య మంత్రి అడ్డు పడతాడా?

In the Court of the Munsif Magistrate, Pulivendula

O.S. 47/95

Rayalaseema Grameena Bank, Nallapureddypalli - Plaintiff

Vs

3. Majjiga Yellappa, S/o. Late chandrayudu aged about 45 years.

4. Majjiga Yellappa, S/o. Late chandrayudu aged about 42 years; both are residing at E. Kothapalli (V) Pulivendula Mandal - Defendants

NOTICE

పై బ్యాంక్ వారు మీ పైన పై కోర్టులో దావా దాఖల చేసి వున్నారు. సదరు దావాలో మీరు స్వయముగా గాని లేక మీ అడ్వకేటు గారి ద్వారా గాని 18.7.95 తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెల్పుకోవలెను. లేనంత మీ పరోక్ష మందు తీర్మానించ బడునని ఖండితముగా తెల్పడమైనది.

డి. రంగారెడ్డి
అడ్వకేటు, పులివెందుల

కావలి సబ్ జడ్జి కోర్టులో

O.S. 77/88 :: E.P. 9/91

సిండికేటు బ్యాంకు కావలి by its manager - వాది

గిరిజ photo mounts కావలి by పి. నారాయణ రావు, పి. గిరిజ - ప్రతివాదులు

వాది Publication

ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తి కావలి సబ్ కోర్టు ఆవరణలో 10.7.95 తేది ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం జరుపబడును కనుక పాటదారులు పాడుకొన వచ్చును.

షెడ్యూలు

నెల్లూరు రి.డి. కావలి సబ్ డి. మర్దూరుపాడు గ్రామం పట్టా 22, S.No. 218, 621/4 అంకణములు ఖాళీస్థలం లేక 0.41 Hectors హద్దులు.

తూ: రోడ్డు; ద: శిద్దాంతి రామమూర్తి స్థలం; ఉ: గోకరాజా సులోచనమ్మ స్థలం; ప: కొత్తూరు లక్ష్మయ్య స్థలం.

ఈ హద్దులోని 621/4 అంకణములు లేక 0.41 Hectors

వాది క్రయం: 3,000/-

అమీనా క్రయం: 12,500/-

దర్భల శ్రీనివాసమూర్తి
వాది అడ్వకేటు

అన్న నోరు తెరిస్తే అంతా రసాభాసే!

ప్రతి నెల అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామన్న వాగ్దానాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ ఎన్టీ రామారావు నిలబెట్టు కున్నారు. ఈ నెల 12వ తేది నుండి 16వ తేది వరకు అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. గత సమావేశాలతో పోలిస్తే

> అసెంబ్లీలో అందరు దేశం ఎమ్మెల్యేలున్నా కాంగ్రెస్, బిజెపిల విసుర్లకు తల్లడిల్లి పోయారు; కమ్యూనిస్టులు అధికార ప్రాపుకోసం అణగిమణగి వుంటున్నారు!

వ్యవధి తక్కువేగా వున్నప్పటికీ ఈసారి సమావేశాల్లో వాడి - వేడి పుష్కలంగా వుండటం విశేషం. ముఖ్యంగా అసెంబ్లీలో 224 మంది తెలుగు దేశం శాసన సభ్యులు, మరో 30 మంది మిత్ర పక్షాల ఎమ్మెల్యే లున్నప్పటికీ అధికార పక్షం పదే పదే ఖంగు తినటం; నామ మాత్రంగా వున్నప్పటికీ కాంగ్రెస్, బిజెపి సభ్యులదే పై చేయి కావటం ఈ సమావేశాల ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు.

కౌరవులు వంద మంది వున్నా అందులో దుర్యోధన, దుశ్శాసనుల పేర్లు మినహా మిగతా వారి అడ్రసే లేనట్లే తెలుగు దేశం ఎమ్మెల్యేలు సభ నిండా వున్నా అందులో చంద్ర బాబు నాయుడు, గాలి ముద్దు కృష్ణమ నాయుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, విద్యాధర రావు, అశోక గజపతి రాజు తదితర ముఖ్యులు నలుగు రైదుగురు ప్రభృతులు మినహా మిగతా వారెవరూ కనీసం నోరెత్తిన పాపాన పోలేదు. ఈ కొరత తీర్చాలని కాబోలు అధినాయకుడు ఎన్టీఆర్ అనవసర సమయాల్లో కూడా నోరు పెట్టి పరిస్థితిని గబ్బు గబ్బు చేసుకున్నాడు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పేరుకు 26 మంది వున్నా అసెంబ్లీకి వచ్చేది అందులో సగం మందే. దాంట్లో కూడా గ్రూపులు, సహాయ నిరాకరణలు వుండటంతో సి.ఎల్.పి. నాయకుడు పి. జనార్ధన రెడ్డి ఒంటి చేతితో అధికార పక్షంతో తల పడాల్సి వచ్చింది. అసెంబ్లీలో సి.ఎల్.పి. నాయకుడిగా తన శక్తి వంచన లేకుండా విరోచిత పోరాటం జరిపి తన పదవికి సార్ధకత చేకూర్చారు. ముఖ్యంగా కృష్ణపట్నం థర్మల్ స్టేషన్ కాంట్రాక్ట్, పరిశ్రమల మంత్రి బ్రహ్మయ్య ఎక్సైజ్ సుంకం ఎగవేత వంటి విషయాల్లో జనార్ధన రెడ్డి నిర్వహించిన పాత్ర ప్రశంసనీయం. అలాగే బి.జె.పి. పక్షం నాయకుడు సి.హెచ్. విద్యాసాగర రావు చతురోక్తులతో మామా అల్లుళ్ల భరతం పట్టిన తీరు చూడ, విన సొంపుగా వుంది. పాపం అధికార ప్రతిపక్షానికి చెందిన కమ్యూనిస్టు సోదరులు మాత్రం అటో ఇటో తేల్చుకోలేక, మదన పడ్తూ నిర్వహించిన భూమిక చూస్తే జాలి పడాల్సి వస్తోంది. మంత్రి బ్రహ్మయ్యను రాజీనామా చేయించాలని కోరుతూ ఒక దశలో ఉభయ కమ్యూనిస్టులు అసెంబ్లీ నుండి వాకౌట్ చేసి ప్రతిపక్షం అనిపించారు. అయితే ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సభలోకి వచ్చి కమ్యూనిస్ట్ సోదరుల్ని సభకు రావాల్సిందిగా కోరుతున్నాను అని పిలుపు ఇవ్వడంతో పోలోమని కమ్యూనిస్టు ఎమ్మెల్యేలంతా సభలోకి వచ్చి అధికార ప్రతిపక్షం అని మరోసారి రుజావు చేసుకున్నారు. ఎన్టీఆర్ కనుసన్నల్లో మెలగాలన్న వారి మానసిక స్థితికి ఈ సంఘటన అద్దం పట్టింది.

అసెంబ్లీలో అధికార విదూషకుడు లేని కొరతను ఈ మారు ఎన్టీఆర్ తీర్చగలిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడో మారు ఎన్నికైన అనుభవం ఏ మాత్రం లేకుండా ఏం మాట్లాడు తున్నాడో తనకే తెలిక సభను ఆశ్చర్యంలో ముంచెత్తాడు.

కృష్ణ పట్నం థర్మల్ స్టేషన్ కాంట్రాక్టులో జి.వి.కె. సంస్థ నుంచి పెద్ద మొత్తంలో ఎన్టీఆర్‌కు ముడుపులు ముట్టాయని కాంగ్రెస్ నాయకుడు పి. జనార్ధన రెడ్డి ఎప్పటి మాదిరిగానే ఆరోపణ చేశాడు. తాము అధికారంలోకి వస్తే వెంటనే కృష్ణ పట్నం కాంట్రాక్టును రద్దు చేస్తామన్న ఎన్టీఆర్ ఎన్నికల వాగ్దానం పై జనార్ధన రెడ్డి పట్టుపట్టారు. జనార్ధన రెడ్డి వాదానికి అధికార పక్షీయులు తమ ధోరణిలో సమాధానం చెబుతుండగా ఎన్టీఆర్ అనవసరంగా లేచి కృష్ణపట్నం థర్మల్ కేంద్రం ప్రాజెక్టును రద్దు చేస్తున్నట్లు

> ముఖ్యమంత్రి మాట్లాడి నప్పుడల్లా ప్రతిపక్షానికిపండుగే; ఆవేశంలో నోరు జారి అనవసర వివాదాలు నెత్తికి తెచ్చుకుంటున్నారు!

ప్రకటించారు. దినితో యావత్తు సభ దిగ్భ్రాంతికి లోనైంది. రాష్ట్రానికి రాక రాక ఒక ప్రాజెక్టు వస్తే దాన్ని రద్దు చేయడ మేమిటని అందరూ అవాక్కయ్యారు. ప్రాజెక్టును ఎప్పుడు రద్దు చేశారో తెలపాలని పి. జనార్ధన రెడ్డి పట్టు పట్టగా ఇప్పుడే రద్దు చేశాం అని మరో బాణం విసిరాడు ఎన్టీఆర్. దీంతో అధికార పక్షం దిగాలు పడగా కాంగి ప్రతిపక్షం కేరింతలు కొట్టింది. ముఖ్యమంత్రి మాట్లాడిన తీరుతో సీనియర్ మంత్రులకు నోట మాట రాక ఆ తర్వాత ఎన్టీఆర్ ఛాంబర్‌కు వెళ్లి ప్రాజెక్టు రద్దు విషయాన్ని చర్చించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కుదుర్చుకున్న కాంట్రాక్టును రద్దు చేసినట్లు చెప్పాల్సి వుండగా పూర్తి ప్రాజెక్టునే రద్దు చేసినట్లు ప్రకటించి పప్పులో కాలేసిన విషయాన్ని వారు ముఖ్య మంత్రి దృష్టికి తెచ్చారు. ముఖ్య మంత్రి కూడా నా భావం కూడా అదే, నేను అలా చెప్పానా! ఏమో! అనడంతో వెంటనే అధికారిక వివరణను తయారు చేసి పత్రికల వారికి పంపించారు. ఏతా వాతా కృష్ణ పట్నం ప్రాజెక్టు విషయమై గతంలో కాంగి ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేసి దాని స్థానంలోనే తిరిగి జివికె సంస్థతో కొత్త ఒప్పందం కుదుర్చు కుంటారన్నది అధినాయకుడి వివరణాంశం.

అయ్యోయ్యో బ్రహ్మయ్య..

ఎక్సైజ్ సుంకం సుమారు మూడున్నర కోట్ల రూపాయల్ని ఎగవేసినట్లు పరిశ్రమల మంత్రి బ్రహ్మయ్య మీద కాంగ్రెస్‌తో సహా బిజెపి, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు తీవ్రంగా ధ్వజ మెత్తాయి. మంత్రి రాజీనామా చేసి తీరాలని సభలో గొడవ చేయటంతో ఎన్టీఆర్ తలదూర్చక తప్పలేదు. మొదట ఎన్టీఆర్ తన మంత్రి వర్గ సహచరుణ్ని నెత్తిన వేసుకున్నట్లు కనిపించటంతో అధికార పక్షం ఆనందానికి హద్దు లేకుండా పోయింది. కాంగ్రెస్ అధినాయకులు వందలాది కోట్ల రూపాయలు స్వాహా చేస్తుంటే తప్పు లేదు కాని మా సోదరుడు ఏదో మూడున్నర కోట్లు తిన్నాడని గగ్గోలు పెడ్తారా! అంటూ ఎన్టీఆర్ గాండ్రించటంతో కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి అధికార పక్షం మతిపోయింది. మంత్రుల నోటి వెంట మాట రాలేదు. మంత్రులంతా కలసి ఎన్టీఆర్ ఛాంబర్‌కు వెళ్లి నిర్ణయాన్ని మార్చు కోవాల్సిందిగా పట్టుబట్టారు. ఎన్టీఆర్ వినలేదు. దాంతో కొందరు మంత్రులు కంట నీరుపెట్టారు. మరికొందరు నెత్తి నోరూ బాదుకున్నారు. ఈ విధంగా ఆరోపణ వచ్చినప్పుడల్లా మంత్రుల్ని రాజీనామా చేయిస్తే ముఖ్యమంత్రితో సహా మంత్రి వర్గంలో ఎవరూ మిగలరని మంత్రులంతా మొత్తుకోవటంతో ఎన్టీఆర్ దిగిరాక తప్పలేదు. సుమారు 45 నిముషాల పాటు ఎన్టీఆర్‌కు, మంత్రులకు జరిగిన వాగ్యుద్ధం చూస్తే ఏదైనా విపరీత పరిణామానికి దారి తీస్తుందా అన్న అనుమానం కలిగింది. అయితే టీ కప్పులో తుఫానులా అంతా తేలి పోవటం ప్రతి పక్షీయులకు ఆశ్చర్యం కలిగించింది. ఎన్టీఆర్ హడావుడిగా



విజయవాడలో జరిగిన పురపాలక నేతల రాష్ట్ర సదస్సులో మాట్లాడుతున్న నెల్లూరు మునిసిపల్ ఛైర్మన్ ఆనం వివేకానంద రెడ్డి

ఎమ్మెల్యేలు తీవ్ర అభ్యంతరం తెలుపుతూ మంత్రి రాజీనామాకు పట్టుబట్టారు. ఉభయ కమ్యూనిస్టులు వాకౌట్ చేశారు. దీనితో ఆవేశం అణచుకోలేక ఎన్టీఆర్ ఉభయ కమ్యూనిస్టుల్ని సభలోకి పిలిచి సరే, నాదేముంది, ఈ విషయమై నిర్ణయాన్ని తమ్ముడికే వదిలేస్తున్నా నంటూ నోరు జారాడు. దానితో బ్రహ్మయ్య లేచి తాను మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు సభలో ప్రకటించారు. ఎన్టీఆర్ సభలోకి వచ్చి మంత్రి రాజీనామాను నేను ఆమోదించ[illegible]ం లేదు; ఈ వ్యవహారాన్ని లోకాయుక్తకు నివేదిస్తున్నాను [illegible]ంటూ హడావుడిగా ప్రకటించి సభ [illegible] నిష్క్రమించారు. ఆ సమయంలో ప్రతి[illegible]క్షీయులు సభలో లేరు. స్థానికంగా ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు అందరూ బయటకు వెళ్లారు. తిరిగి వచ్చి ఎన్టీఆర్ చేసిన ప్రకటన తెలుసుకొని నెత్తి నోరు బాదుకున్నారు.

Edited, Printed and Published by Nellore Dolendra Prasad at Zaminryot Press, Offset Printing at Nayagara Paper Products Ltd